1
నవతెలంగాణ
మహబూబ్‌నగర్
సోమవారం | మే 06, 2024 | www.navatelangana.com

నగదు పట్టివేత



నవతెలంగాణ బాలానగర్

బాలనగర్ మండల పోలీస్ స్టేషన్ సమీపంలో జాతీయ రహదారి పై ఎన్నికల కోడ్ ఉన్నంతన చెక్‌పోస్ట్‌వద్ద వద్ద బాలానగర్ మండలం పెద్దరేవెల్లి గ్రామానికి చెందిన సుధాకర్ గౌడ్ ఏడు లక్షల రూపాయలు తీసుకు వెళుతుండగా హైదరాబాదు నుండి గ్రామానికి తీసుకెళ్తుండగా పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నాట్టు ఎస్సై త్రిపాటి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తునట్టు తెలిపారు.

కొనసాగుతున్న బీఆర్ఎస్ ప్రచారం

నవతెలంగాణ- బాలానగర్



ఈనెల 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న దృష్ట్యా గ్రామ గ్రామాన బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం ఇంటింటి నిర్వహిస్తున్నారు. ఆదివారం బాలానగర్ మండల పరిధిలోని ఉడిత్యాల ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేడుకుంటున్నారు గతంలో బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి పనులు మీకందరికీ తెలుసున్నారు. పెన్షన్,నీళ్లు, కరెంటు ఇచ్చారన్నారు. కారు గుర్తుకే ఓటేసి మళ్లీ శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సహకారంతో ఎన్నికల ప్రచారం జోరందుకుంటుంది. ప్రచా రంలో మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, ఆవుల నరేందర్ ,ఏ నరసింహ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగం మార్చడం కోసం బీజేపీ కుట్రలు

- విద్వేషాలతో సాధించేది ఏమిలేదు.
- జోగులాంబ సాక్షిగా తొమ్మిదో తారీఖు లోపల రైతు భరోసా,
- ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ చేసి తిరుతాం
- ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ, సిఎం రేవంత్





నవతెలంగాణ -ఇటిక్యాల

దేశం లో మరోసారి బీజేపీ ప్రభుత్వం వస్తే భారత రాజ్యాంగాన్ని మార్చాలనికుట్రలు చేస్తుందన్నారు. ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి సాధించేది ఏం లేదని, ప్రేమతో అసాధ్యమైనది కూడా సుసాధ్యం చేయొచ్చు అని కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ అన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నగర కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవిని ఆశీర్వదించేందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జోగులాంబ జిల్లాలోని ఎర్రవల్లి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా హాజరై ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ నడిగడ్డ ప్రాంతంలో బంగ్లా రాజకీయాన్ని బద్దలు కొట్టాలన్నారు. మాజీ మంత్రి డీకే అరుణకు కాంగ్రెస్ పార్టీ ఇంతకు ఏమి తక్కువ చేసిందన్నారు. జడ్పీటీసీ, ఎమ్మెల్యే, మంత్రి వరకు అన్ని పద వులను కాంగ్రెస్ పార్టీ ఇచ్చిందన్నారు. చేస్తున్న అసత్య ప్రచారాన్ని



ప్రజలు తిప్పి కొట్టాలన్నారు. జోగులాంబ అమ్మవారి సాక్షిగా 9వ తారీకు లోపల రైతులందరికీ రైతు భరోసా ఆగస్టు 15 లోపల రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ఆయన అన్నారు.అనంతరం మాట్లాడుతూ ఈ సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో జరుగుతున్న ఎన్నికలు బిజెపి కూటమికి కాంగ్రెస్ కూటమికి జరుగుతున్న పోరాటమని ఈ పోరాటంలో కాంగ్రెస్ కూటమిని అధికారంలోకి తేవాలనిరాహుల్ గాంధీ అన్నారు. దేశాన్ని పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం తన స్నేహితులైన 22 ధనిక కుటుంబాలకు 16 లక్షల కోట్ల రూపాయలను దారా దత్తం చేశారని రాహుల్ గాంధీ అన్నారు. ఈ డబ్బును ఈ దేశంలో ఉన్న 25 వేల కోట్ల మంది పేదలకు పంచవచ్చునని రాహుల్ గాంధీ అన్నారు.కాంగ్రెస్ పార్టీ రైతులకు సహాయం చేద్దామని సూచిస్తుంటే రైతులను సోమరి పోతులను చేయడానికా అని మోడీ అంటున్నారన్నారు. కానీ ప్రభుత్వ ధనాన్ని పేద ప్రజలకు పంచడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని రాహుల్ గాంధీ అన్నారు. తెలంగాణ ప్రజలకు మేము ఇచ్చిన గ్యారెంటీలను చేసి చూపిస్తున్నామని, ఈ విధంగానే భారతదేశంలోని అన్ని రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం దేశంలో అధికారంలోకి రాగానే గ్యారెంటీలను ఇవ్వబోతున్నా మని రాహుల్ గాంధీ అన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభు త్వం అధికారంలోకి రాగానే దేశంలో ఉన్న ప్రతి పేదవారి జాబితాను సేకరించి వారందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తామన్నారు. ప్రతి సంవత్సరం బీద మహిళలకు బ్యాంకు ఖాతాలో లక్ష రూపాయలు జమ చేస్తామని రాహుల్ గాంధీ అన్నారు. 10 సంవత్సరాలు పరిపాలించిన మోడీ ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించకుండా నిరుద్యోగులను మోసం చేస్తున్నదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు శిక్షణ కల్పించి ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు కల్పిస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేసి నిర్వీర్యం చేయడానికి ప్రయత్నిస్తున్నదన్నారు. కాంగ్రెస్ కూటమి రాజ్యాంగాన్ని రక్షించడానికి కంకణ బద్ధులై ఉన్నదని రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగాన్ని రద్దు చేస్తే ప్రస్తుతం మనకు అందుతున్న హక్కులు, ఉద్యోగ అవకాశాలు ప్రతి ఒక్కటి రాజ్యాంగ ద్వారానే అమలు అవుతున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. వాటిని పేద ప్రజలు పొందకుండా ఉండుటకు బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం రద్దు చేసి రాజ్యాంగాన్ని మార్చిన మరుక్షణమే బడుగు బలహీన వర్గాలకు అందుతున్న రిజర్వేషన్లు రద్దు అవుతాయని రాహుల్ గాంధీ అన్నారు. రాజ్యాంగం రక్షించబడాలంటే పేద ప్రజలకు సంక్షేమ ఫలాలు అందాలంటే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ కూటమి అధికారంలోకి రావాలని, దానికోసం తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలు కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రతి ఒక్కరు కృషిచేసి కాంగ్రెస్ కూటమికి అధికారం కట్టబెట్టాలని రాహుల్ గాంధీ అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధినేత దీపదాస్ మున్షి, మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు మెఘా రెడ్డి, రాజేష్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ సరిత తిరుపతయ్య, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు వెంకటేష్‌యాదవ్.సీనియర్ నాయకులు మాణిక్య రెడ్డి,స్థానిక మాజీ సర్పంచ్ రవి, ఎంపిటిసి భర్త నీలి శీను, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లక్ష్మీనారాయణ రెడ్డి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల నుంచి వచ్చిన పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు..



మీ సమస్యలను పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్ నగర్

మీ సమస్యలను పరిష్కరిస్తానని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి హామీనిచ్చారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని రాజీవ్ గృహకల్ప లో జరిగిన పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. అంతకు ముందు బుడగ జంగం వడ్డెర బస్తీ, రాజీవ్ గృహకల్ప లో బీఆర్ఎస్ పార్టీ కి చెందిన పలువురు నాయకులు కార్యకర్తలు అభిమానులు ఆదివారం మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దోపిడి దౌర్జన్యాలకు నేను పూర్తిగా వ్యతిరేకం అని ఎవరు ఏ తప్పిదం చేసినా క్షమించేది లేదని ఆయన స్పష్టం చేశారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో మహబూబ్ నగర్ పార్లమెంటు స్థానానికి ఇంచార్జీ గా మన మహబూబ్ నగర్ ముద్దు బిడ్డ గౌరవనీయులు రేవంత్ రెడ్డి ఉన్నారని, వారికి బలాన్ని శక్తిని ఇచ్చేందుకు మనందరం కలిసి కట్టుగా, పార్టీలకు అతీతంగా అండగా నిలిచి వంశీచంద్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్థించారు. రానున్న 5 సంవత్సరాలలో పాలమూరును అన్ని రంగాల్లో అభివృద్ధి పరుచుకొందామని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మారేపల్లి సురేందర్ రెడ్డి, కౌన్సిలర్ యాదగిరి గౌడ్, రాధా అమర్, లింగమయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

13న ఓటింగ్ లో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి



నవతెలంగాణ -మహబూబ్ నగర్

ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో ప్రతి ఒక్కరు ఓటు హక్కును పాల్గొనాలని జిల్లా అదనపు పాలన అధికారి శివేంద్ర ప్రతాప్ అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ జిల్లా స్వీప్ (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడుకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్)ఆధ్వర్యంలో అవగాహనా ర్యాలీ నిర్వహించబడింది. రాబోయే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో, ఎన్నికల ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ఎన్నికల సంఘం సూచనల మేరకు స్వీప్ ర్యాలీ నిర్వహించబడింది.జిల్లా కలెక్టర్‌గారి ఆదేశాల మేరకు అదనపు పాలనాధికారి శ్రీ శివేంద్ర ప్రతాప్ ర్యాలీని పచ్చజెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జాతి,కుల-మతాల తేడా, వయోబేధం లేకుండా అన్ని వర్గాల వారు ఓటింగ్ లో తప్పక పాల్గొనాలని ఓటర్ల ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు పాలనాధికారి మాట్లాడుతూ "ఈ నెల 13 న నిర్వహించబోయే ఎన్నికల్లో ప్రతీ ఒక్కరు పాల్గొనాలని, 18 సం. దాటిన ప్రతీ ఓటరు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. తీవ్రమైన ఎండను దృష్టిలో ఉంచుకొని సాయంత్రం 6 గం. వరకు ఓటింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం పలు కార్యక్రమాలు చేపడుతోందన్నారు. అందులో భాగంగా అన్ని వర్గాల వారు పాల్గొని ఒక్క ఓటు కూడా వ్యర్థం కాకుండా అందరూ ఓటింగ్ లో పాల్గొనేలా ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాజాత బృంద గీతాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ట్రాన్ జెండర్లు తమ వంతు పాత్రగా ర్యాలీ లో చురుకుగా పాల్గొని నినాదాలిచ్చారు.బ్యాలెట్ మిన్న వంటి హోరెత్తిన నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించారు. స్వీప్ నోడల్ అధికారి డా. శ్రీధర్ సుమన్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎన్నికల సిబ్బంది, మెప్మా మహిళా సిబ్బంది, కళాజాత బృందం, ఎస్ సీసీ క్యాడెట్లు, ఐసీడీఎస్ మహిళా కార్యకర్తలు, సమ్మర్ క్యాంపు విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, ట్రాన్స్ జెండర్లు మొత్తం 600 పైగా పాల్గొన్నారు.

పండ్ల వ్యాపారులకు పూర్తి మద్దతు: యెన్నం శ్రీనివాస్ రెడ్డి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

పండ్ల వ్యాపారులకు నా పూర్తి మద్దతు ఉంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ పట్టణ పండ్ల వ్యాపారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. మీకు చాలా సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది అని, అది నా పూర్తి బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. దాదాపు 11 వేల మంది కూరగాయలు పండ్లు వీధుల్లో వ్యాపారాలు చేస్తున్నారని, కొందరి ఆర్థిక పరిస్థితి బాగాలేని వారికి బ్యాంకు వారితో మాట్లాడి లోన్స్ ఇప్పించే ఏర్పాటు చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతే కాకుండా వీధి వ్యాపారుల కోసమే ప్రభుత్వం చేత వడ్డీ లేని రుణాల కోసం ఒక బ్యాంకు ఏర్పాటు కోసం ముఖ్యమంత్రి గారితో మాట్లాడి కృషి చేస్తానని ఆయన చెప్పారు. మన మహబూబ్ నగర్ అభివృద్ధి కి పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని, పార్టీలకు అతీతంగా కాంగ్రెస్ పార్టీ కి అండగా నిలవాలి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ పి వెంకటేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ అబ్దుల్ నిసార్, యం డి హుస్సేన్, మునావర్, మధు, అక్బర్, షాహెద్, ఖాజా, నియాజ్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా పై చర్యలేవి...

- 100 డయల్ కు కాల్ చేసినందుకు ఎస్సై బెదిరింపులు..
- ఎస్సై,ఇసుక మాఫియా వ్యక్తుల నుంచి ప్రాణహాని ఉందని యువకుడి ఆవేదన

నవతెలంగాణ-గండీడ్

మండలంలో ఇసుక అక్రమ రవాణాయథేచ్ఛగా జరుగుతుందని ఏప్రిల్ 30న నవతెలంగాణ దినపత్రికలో వార్త ప్రచురితమైన విషయం పాఠకులకు వితమే..ఆదివారం ఇసుక మాఫియా వ్యక్తుల అంతర్గత విభేదాల వల్ల రంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గొల్ల మల్లేష్ రాత్రి వేళల్లో 20 నుంచి 40దాకా వాగు నుండి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని 100 డయల్ కు కాల్ చేశారు. కాల్ చేయడం వల్ల మహమ్మదాబాద్ ఎస్సై తనపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తానని బెదిరిస్తున్నాడని తెలిపారు.ఇసుక మాఫియా వ్యక్తుల నుండి తనకు ప్రాణహాని ఉందని,మండల కాంగ్రెస్ నాయకులు ఇద్దరు ముగ్గురు ఇసుక మాఫియా వ్యక్తుల నుండి ఒక ట్రాక్టర్ కు 2500 వసూలు చేసి ఎస్సైకి ముడుపులు చెల్లించారని,ఆడియో వాట్సాప్ లో పోస్ట్ చేశాడు.వీళ్ళపై ఉన్నతాధికారులు చర్య తీసుకోవాలని కోరాడు.దీనిపై ఎస్సైకి ఫోన్ చేయగా స్పందించలేదు

ఎన్నికలు బహిష్కరిస్తున్నాం...

- 4వ వార్డు ఎదిర గ్రామ ప్రజలు
- రాజ్యాంగం మీద మాకు గౌరవం ఉన్నది...
- రాజ్యాంగం ప్రకారం మా గోడు పట్టించుకోని నాయకులకు... పార్టీలకు ఓట్లు వేసేది లేదు..?
- నాలుగవ వార్డు, ఎదిర లో పోస్టల్ బ్యాలెట్ మొదటి ఓటును బహిష్కరించిన దివ్యాంగురాలు వసంత
- అమర రాజా లిథియం బ్యాటరీ కంపెనీ కాలుష్యం తో మా ఊరు వల్లకాడు కాకుండా అడ్డుకుంటాం..
- చందాలు వేసుకుని గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేస్తాం..
- అమర రాజ లిథియం బ్యాటరీ కంపెనీ నీ రద్దు చేయండి... లేదంటే ప్రాణ త్యాగాల కైనా సిద్ధం.!!
- అమర రాజ బ్యాటరీ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి

నవతెలంగాణ మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాజ్యాంగం అంటే మాకు గౌరవమున్నది. రాజ్యంగము ప్రజలకు ఇచ్చిన హక్కులను కాలరాస్తున్న పార్టీలకు నాయకులకు ఓట్లు వేసేది లేదని అమర రాజా వ్యతిరేక పోరాట సమితి సభ్యులు మాజీ కౌన్సిలర్ శివశంకర్ తెలిపారు. ప్రభుత్వం పరిశ్రమలకు ఎక్కడ అనుమతులు ఇచ్చిన ఆకంపెనీలో ఏమి తయారు అవుతుంది, విధి విధానాలు చూసుకోవాలి. కాలుష్య పర్యావరణ ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా అని ఆలోచన చేయాలన్నారు. ఈ కంపెనీ లో ఏమి తయారు అవుతుంది,దీని వల్ల ప్రజలకు ప్రాణ హాని ఉన్నదా అని ఆలోచించాలి. ప్రజల ప్రాణాలను దృష్టి లో పెట్టుకొని సైంటిస్ట్ ల చేత నిర్ధారించుకోవాలి. కానీ ఎదిర, సిద్దయపల్లి, అంబటిపల్లి, దివిటిపల్లి లోనీ రైతుల తో ఐటి కంపెనీ పేరుతో భూములు తీసుకొని కాలుష్యం వెదజల్లే అమర రాజా లిథియం బ్యాటరీ కి అనుమతులు ఇవ్వడం పెద్ద మోసమని అమర రాజా బ్యాటరీ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి సభ్యులు తెలిపారు. ఆదివారం ఎదిరలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో సభ్యులు మాట్లాడుతూ ఐటి కంపెనీ లు వస్తాయి మీ గ్రామాల యువతకు ఉపాధి లభిస్తుందని చెప్పి ప్రజాభిప్రాయ సేకరణ చేసి నేడు మొత్తం భూమిని కాలుష్యం వైపు జల్లే అమర రాజా లిథియం బ్యాటరీ కంపెనీకి భూములు కట్టబెట్టడం మోసం అని వారు తెలిపారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి మోసం చేశారనీ చెప్పి ,ఎన్నికల్లో మీరు ఓట్లు వేయండి మేము అమర్ రాజా కంపెనీని అడ్డుకుంటామని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ప్రచారంలో హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తరువాత మా సమస్యలని గాలికి వదిలివేశారన్నారు. అంచేత పార్లమెంట్ ఎన్నికలు బహిష్కరించేందుకు గ్రామ ప్రజలందరూ మీటింగ్ ఏర్పాటు చేసుకొని తీర్మానం చేసుకున్నామన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదుర్కొన్న ఓట్లు మాత్రం వేసేది లేదని ఎన్నికలు బహిష్కరిస్తున్నామని ప్రకటించారు. ప్రతినిదులు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను కూడా తుంగలో తొక్కారని వాపోయారు. అమర రాజాలిథియం బ్యాటరీ కంపనీ పై గ్రీన్ ట్రిబ్యునల్ లో చందాలు పోగు చేసుకొని అయిన కేసులు వేస్తామని తెలిపారు. నాలుగో వార్డ్ కౌన్సిలర్ యాదమ్మ హను మంతు మాట్లాడుతూ మా ఎదిర గ్రామం లో దాదాపు 8000 ఓట్లు ఉన్నాయన్నారు.ప్రతి ఒక్కరి అభిప్రాయం తీసుకున్న తరవాత నే ఎన్నికల బహిష్కరణకు ముందుకు వచ్చామని తెలిపారు. ముందు ముందు అమర రాజ కాలుష్యం నుండి ప్రజల ప్రాణాలను వన్య ప్రాణులను కాపాడటం కోసం ఈ నిర్ణయం సమిష్టిగా తీసుకు న్నామని ఆమె తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ శ్రీనాథ శర్మ మాట్లాడుతూ అమర రాజా లిథియం బ్యాటరీ నీ అడ్డుకొని తమ గ్రామ ప్రజల ప్రాణాలు కాపాడటమే తమ లక్ష్యమని, దీనికోసం ఎలాంటి ప్రాణ త్యాగానికైనా సిద్ధమని తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన దివ్యాంగురాలు వసంత శనివారం రోజు ఉద్యమానికి నేను సైతం అంటూ పోస్టల్ బ్యాలెట్ ఓటును బహిష్కరించడం విశేషం.ఈ కార్యక్రమంలో పెద్ద హనుమంతు, ఎల్.రాములు, యాదిరెడ్డి జి.రాములు, జంగయ్య, శ్రీనాథ శర్మ, కోట్ల వెంకటయ్య, సుధ నర్సింహులు, హాకీం ,అల్లి ఎల్లయ్య, చిన్నకృష్ణ, వెంకటేష్, నవకాంత్ రెడ్డి బచ్చన్న, శేఖర్,కృష్ణయ్య, అమర్నాథ్ రెడ్డి, ముయ్యలి సత్యం, భానుచందర్, అజీజ్, శ్రీనివాస్ రెడ్డి, టి.నాగరాజు, అశోక్, శివకుమార్,ఆంజనేయులు,వెంకట రాఘవ, శ్రీనివాస్, మోహన్, చర్ల వెంకటయ్య, శ్రీకాంత్, కురువ బాలయ్య ముయ్యల నరసింహులు, అమర రాజా బ్యాటరీ పరిశ్రమ వ్యతిరేక పోరాట సమితి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



సుర్రుమంటున్న సూరీడు

ఉమ్మడి జిల్లాలో ఎండల తీవ్రత రోజు రోజుకు పెరుగుతోంది. రాత్రి ఉక్కపోత పగలు వడదెబ్బతో ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు.బండలను పగలేసే ఎండలు భవన నిర్మాణ రంగ కార్మికులు, వ్యవసాయ కూలీలను ఇంట్లో నుంచి బయటకు రాకుండా చేస్తున్నాయి.

- బండలను పగలేస్తున్న ఎండల
- నాగర్‌కర్నూల్ , మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాలో 46 డిగ్రీలు
- వర్షాలు ఆలస్యం అయితే ఇంకా ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం
- రాత్రి ఉక్కపోత పగలు వడదెబ్బ
- బయటకు వెల్లలెక పోతున్న వ్యవసాయ కూలీలు, నిర్మాణ రంగ కార్మికులు
- వడదెబ్బ పెరుగుతున్న మరణాలు
- ఆందోళనలో జిల్లా ప్రజలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

నారాయణపేట, మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్‌లో 46 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి. జిల్లా వ్యాప్తంగా వడదెబ్బతో ఇప్పటికే ఎనిమిది మందికి పైగా చనిపోయారు. వడగాడ్పులకు అతివీరేచనాలతో పాటు ఎండలకు సొమ్మసిల్లి ఆస్పత్రిలో చేరే వారి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. చల్లటి పానీయాలు, నీడ కోసం జిల్లా ప్రజలు పరుగులు పెడుతున్నారు. ఒక హోరు వైపు ఎన్నికల ప్రచార రు మరోవైపు ఎండ వడ గాడ్పులతో జిల్లా ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోంది. గత వారం రోజులుగా క్రమంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.నాగర్‌కర్నూల్ జిల్లాలో 46.2 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా మహబూబ్‌నగర్‌లో 46 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు చేరుకున్నాయి. బండమీద గుడ్డు పగల గొట్టి వేస్తే... రెండు నిమిషాలకే ఆమ్లేట్‌గా మారుతోందంటే ఉష్ణోగ్రతలు ఏ స్థాయిలోల ఉన్నాయో మనకు తెలుస్తోంది. పెరిగిన ఉష్ణోగ్రతల వల్ల రోజు కూలీ చేసుకుని జీవించే వారికి కూలీ పనులకు పోవడం కష్టంగా మారింది. ముఖ్యంగా ఉదయం 8 గంటల నుంచి సాయంకాలం 6 వరకు ఉష్ణోగ్రతలు తగ్గడం లేదు. ఉపాధి, వ్యవసాయ,నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కూలీలు సాంకేతిక సిబ్బంది సైతం ఇబ్బంది పడుతున్నారు. ఎండలకు తాలలేక ప్రజలు ఉక్కిరి బిక్కిరవుతున్నారు. వేసవిలో లబించే తాటి ముంజలు, కొబ్బరి బొండాలు, కర్బూజ, కలంగీరి, వంటి పానీయాలను తాగుతూ సేద తీరుతున్నారు. ఉక్కపోతకు తోడు కరెంటు కోతలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. రాత్రి పగలు తేడా లేకుండా ఇంట్లో ఉండే పరిస్థితులు లేకుండా చేస్తున్నాయి. పని ప్రదేశాలలో యజమానులు, ప్రభుత్వం కొన్ని మౌళిక వసతులు కల్పించి వీరిని ఆదుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు.

ఎండాకాలంలో జాగ్రత్తలు తప్పనిసరి

జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు చేరుకున్నాయి. ఈపరిస్థితుల్లో ఉష్ణోగ్రతల నుండి మనం దూరంగా ఉండాలి. బయటకు వెల్లవలసి వస్తే..కొన్ని జాగ్రతలు తీసుకోవాలి. ముఖ్యంగా తాగునీటిని ఎక్కువగా తీసుకోవాలి. ద్రవ పదార్థాలను అధికంగా వాడటం ద్వారా శరీరం వేడిమినుంచి రక్షించబడుతోంది. వడదెబ్బకు గురైనట్లు మీరు గమనిస్తే...వెంటనే సమీప ఆస్పత్రికి తీసుకెళ్లండి. లేనిచో విలువైనా ప్రాణాలు పోయే అవకాశాలున్నాయి. ఎండలు తగ్గేవరకు మనం వడదెబ్బకు దూరంగా ఉండాలి.

దాక్టర్ చెన్నయ్య, అనిత కేర్‌వేల్ ఆస్పత్రి, నాగర్‌కర్నూల్

ఈవీఎంలో పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దు

• జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



వనపర్తి : ఎన్నికల్లో కీలకమైన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం ఇవ్వొద్దని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ సూచించారు. ఆదివారం చిట్యాల వ్యవసాయ మార్కెట్ యార్డు గోడౌన్ లో సహాయ రిటర్నింగ్ అధికారి ఎం నగేష్ పర్యవేక్షణలో, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో సెక్టార్ అధికారులు ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి కమిషనింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో కీలకమైన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా జాగ్రత్తగా పూర్తి చేయాలని సూచించారు. మాక్ పోలింగ్ నిర్వహించి పోలింగ్ డే కోసం ఈవీఎం లను సిద్ధం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎం నాగేష్, ఎన్నికల అధికారులు, సెక్టార్ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం..



అమరచింత: అమరచింత మండలంలోని నాగలకడుమూరు, ధర్మపురి, అమరచింత పట్టణాలలో కాంగ్రెస్ శ్రేణులు ఆదివారం విస్తృతంగా పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆయుబ్‌ఖాన్ మాట్లాడుతూ దేశంలో తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని దీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నటిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పకుండా అమలు చేస్తారని తెలిపారు. ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చల్ల వంశీచంద్‌రెడ్డిని తప్పకుండా గెలిపించాలని కోరారు. అలాగే అమరచింత పట్టణంలోని రెండో వార్డులో మాజీ ఎంపిటిసి తిరుమలేశ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని కొనసాగిస్తూ కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, నాయకులు పోసిరి గారి విష్ణు, నరసింహులు గౌడు, వెంకట కృష్ణారెడ్డి, బ్రహ్మయ్య, శ్రీను, వెంకటన్న పాల్గొన్నారు.

కొనసాగుతున్న మేడే ఉత్సవాలు



నవతెలంగాణ- అమరచింత

అమరచింత మున్సిపాలిటీలోని ఆజాద్ నగర్ లో ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆజాద్ నగర్ సీపీఐ(ఎం) పార్టీ నాయకులు షేక్ పాషా మే డే జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) పార్టీ మండల నాయకులు అజయ్, ఆర్ఎన్ రమేష్‌లు మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారం చేపట్టాక కార్మిక హక్కులను హరిస్తూ కార్మిక చట్టాలను సవరించి నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందని ధ్వజమెత్తారు. మతాల పేరుతో ప్రజలను విచ్ఛిన్నం చేసి రాజకీయ లబ్ధి పొందేందుకు బీజేపీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు. పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి సీపీఐ(ఎం) పార్టీ సంపూర్ణ మద్దతు పలుకుతూ ప్రచారం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు బుచ్చన్న, శ్యాంసుందర్, రాఘవేందర్, చంటి, అరుణ్ కుమార్, సుజ్ఞానం, ఇమ్మానియేల్, ప్రకాశం, నెపోలియన్, రవి, వాహెద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలి

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణ, గ్రామాలల్లోఆదివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ప్రచారంకొనసా గించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి బలపరచాలని కోరారు. ఆత్మకూరు పట్టణంలో 9వ వార్డు నుంచి మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ మాండ్ల రామకృష్ణ ,కొత్త బోయ శేఖర్,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.అలాగే మూలమల్ల గ్రామంలో ఎండీ రఫీక్ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు. అదేవిధంగా జూరాల గ్రామంలో వీరేశలింగం,శివ ఆధ్వర్యంలో ప్రచారం కొనసాగించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీతో రాజ్యాంగానికి పెను ముప్పు: సీపీఐ

నవతెలంగాణ వనపర్తి

బీజేపీతో రాజ్యాంగానికి ముప్పు పొంచి ఉందని, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి బీజేపీని బొంద పెట్టాలని సీపీఐ పట్టణ కార్యదర్శి జే. రమేష్, సీపీఐ అనుబంధ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ పిలుపునిచ్చారు. వనపర్తి పట్టణ కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో జె. రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఇండియాను హిందూ దేశంగా మార్చాలని భావిస్తున్న బీజేపీ హిందువులు మైనార్టీల మధ్య మత విద్వేషం రెచ్చగొడుతోందన్నారు. దేశంలో అనేక మతాల ప్రజలు ఉన్నారన్నారు. అందరి హక్కులను భద్రతను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగం రాయబడిందన్నారు. ఎస్సీ , ఎస్టీ , బీసీ , మైనార్టీలు రాజ్యాంగ రక్షణ పొందుతున్నారన్నారు. ఈ ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు ఇమ్మని ప్రజలను బీజేపీ కోరుతున్నది రాజ్యాంగాన్ని రద్దు చేసేందుకేననీ ఆరోపించారు. ఇప్పటికే ఆదాని అంబానీలకు దేశాన్ని దోచి పెట్టారని పేదలకు రైతులకు కార్మికులకు తీవ్ర నష్టం చేశారన్నారు. నరేంద్ర మోడీ ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి రైతు ఖాతాలో రూ. 15 లక్షలు, రైతు ఆదాయం రెట్టింపు వంటి ఎన్నో హామీలు ఇచ్చి,ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. దాని నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రాముడు, అక్షింతలు, మత విషయాలను ప్రజల ముందుకు తెచ్చారన్నారు. ఈ కుట్రను ప్రజలు గ్రహించాలన్నారు. బీజేపీ నుంచి ఉన్న ముప్పును గుర్తించి, ఇండియా కూటమిలో భాగస్వామిగా నరేంద్ర మోడీని గద్దెదించేందుకు పోరాడుతోందన్నారు. ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తెలంగాణలో సీపీఐ కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తోందన్నారు. ప్రజలు ఆలోచించి ఓటెయ్యాలన్నారు. వనపర్తి నియోజకవర్గంలో సీపీఐ కాంగ్రెస్ అభ్యర్థి మల్లురవి పక్షాన ఎన్నికల ప్రచారం చేస్తోందన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రకుర్మయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్, సీపీఐ నాయకులు చిన్న కుర్మయ్య, రాంబాబు, కొండన్న తదితరులు పాల్గొన్నారు.

బీడీ యాజమాన్యాలతో చర్చలు విఫలం

• ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం

అమరచింత: బీడీ కార్మికుల కూలి రేట్లు పెంపుకై రెండు దఫాలుగా బీడీ యాజమాన్యాలతో చర్చలు చేసిన విఫలమయ్యావని ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. సూర్యం తెలిపారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని మార్క్స్ భవనంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీడీ కూలి పెంపుకై కార్మికులందరూ సన్నద్ధమై ఉండాలని పిలుపునిచ్చారు. బీడీ యాజమాన్యం మొండి వైఖరిని అవలంబిస్తూ వీధి కూలీ పెంపుదలకై అనాసక్తి చూపుతున్నారని తెలిపారు.పీఎఫ్‌లో తప్పులను యాజమాన్యమే సరి చేయాలని డిమాండ్ చేశారు.బీడీ కూలి డిమాండ్ల సాధనకై బీడీ కార్మికులందరూ చైతన్యమై వీధి కూలీ పెంచేదాకా ఉద్యమం చేయాలని పిలుపనిచ్చారు.కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సామేలు, ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ పాల్గొన్నారు.

జన జాతర సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ- చిన్నంబావి



మండలంలోని వివిధ గ్రామాల నుంచి జనజాతర బహిరంగ సభకు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎర్రవల్లిలో జరిగే బహిరంగ సభ కు తరలి వెళ్లారు. నాగర్ కర్నూలు ఎంపీ అభ్యర్థి మల్లు రవిని మెజార్టీ తో గెలిపించాలని , మన కాబోయే భావి భారత ప్రధాని కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ హాజరవుతున్న జనజాతర సభకు రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపు మేరకు.. లక్ష్మీ పల్లి , వెల్లటూరు , పెద్దదగడ , చెల్లేపాడు, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తరలి వెళ్లారు.

పెబ్బేరు : ఎర్రవల్లిలో జరిగే కాంగ్రెస్ రోడ్ షో కు పెబ్బేరు మండలం నుంచి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. దేశ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనున్న నేపథ్యంలో వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ... పెబ్బేరు మండల కేంద్రంలో పాటు అన్ని గ్రామాల నుంచి నాయకులు , కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు భారీ ఎత్తున రాహుల్ గాంధీ రోడ్ షోకు తరలించారు.

వీపనగండ్ల : నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అ మల్లు రవి గెలిపించాలని కోరుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎర్రవల్లిలో నిర్వహించే బహిరంగ సభకు మండల పరిధిలోని కల్వరాల, సంగినేనిపల్లి, గోవర్ధనగిరి, బొల్లారం తూముకుంట పలు గ్రామాల నుంచినాయకులు కార్యకర్తలు, ప్రజలు వాహనాలలో భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఇంద్ర కంటి వెంకటేష్, మాజీ మండల రైతు బంధు అధ్యక్షులు, వల్లభాపురం నారాయణరెడ్డి, ఎత్తం కృష్ణయ్య యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, చక్ర వెంకటేష్, రమేష్ గౌడ్, పెంటయ్య, నరసింహ, కుమ్మరి వెంకటస్వామి, బి వెంకట స్వామి, రవీందర్ రెడ్డి బస్వరాజ్ గౌడ్ ,కావలి మహేష్ , గోపి పాల్గొన్నారు.

ఎంపీ ఎన్నికల్లో .. బీజేపీని ఓడించాలి

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్



నవతెలంగాణ - వనపర్తి

మార్క్స్ స్ఫూర్తితో ప్రస్తుతం జరగబోతున్న పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డీ జబ్బార్ పిలుపు నిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యం లో కారల్ మార్క్స్ జయంతి సందర్భంగా పార్టీ జిల్లా కార్యాలయంలో మార్క్స్ చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రపంచంలో కార్మికుల రాజ్యం రావాలని, దోపిడీ అంతం కావాలని సరైన సిద్ధాంతం రాసినటువంటి వ్యక్తి మార్క్స్ అన్నారు.దోపిడీ లేని వ్యవస్థ రావాలంటే కార్మిక వర్గం ఐక్యంగా పోరాటాలు నిర్వహించాలని వారన్నారు. ఈ సిద్ధాంతం అనుసరించే కొన్ని దేశాలలో కమ్యూనిస్టు రాజ్యాలు ఏర్పడే అని అన్నారు. మార్క్స్ చూపిన బాటలో మనం నడవాలని. అందుకోసం భారతదేశంలో కార్మిక,రైతు వ్యతిరేక ప్రభుత్వమైన బీజేపీ ప్రభుత్వాన్ని ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, బీజేపీ అంబానీ, ఆదానీ, పెట్టుబడుదారుల కోసం పనిచేసే పార్టీ కాబట్టి దీనిని ఓడించడం కోసం ప్రయత్నం చేయాలన్నారు.అదేవిధంగా కార్మికులు, రైతులు ఐక్యం కాకుండా కులాలు, మతాల మధ్య చిచ్చులు పెట్టి ఉన్నాదాన్ని రెచ్చగొట్టే పార్టీ బీజేపీ అన్నారు. మార్క్స్ స్ఫూర్తితో ఈ ఎన్నికల్లో వామపక్షాలను, లౌకిక శక్తులుగా ఉన్న పార్టీలు, కాంగ్రెస్ పార్టీను గెలిపిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాల్ రెడ్డి, నాయకులు పరమేశ్వర చారి, ఆది,నందిమల్ల రాములు, ఉమా, నీలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద పార్టీలను ఓడిద్దాం

చిన్నంబావి : మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం) మండల పార్టీ విస్తృత సమావేశం ఎం వెంకటేష్ అధ్యక్షతన జరిగింది. సీపీఐ(ఎం) మండల పార్టీ సభ్యుల విస్తృత సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భారతదేశంలో పది సంవత్సరాల నుంచి బీజేపీ ప్రభుత్వం కార్మిక, కర్షకులకు వ్యతిరేకంగా నూతన చట్టాలను తెస్తూ మరోపక్క ఉన్న చట్టాలను ఊడబెరుకుతూ కార్మిక కర్షకుల హక్కులను హరించి కష్టజీవుల కష్టార్జితాన్ని కడుపు నిండిన సంపన్నులకు దోచిపెడతా ఉందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ఆదాని, అంబానీ వారికి అప్పనంగా అప్పజెప్తా ఉంది. నిరుద్యోగులను పెంచి పోషిస్తూ ఉపాధి కల్పించక, ఉద్యోగాలను కల్పించక యువతకు దేశ అభివృద్ధిలో పాత్రకు అవకాశాన్ని కల్పించకుండా గాలికి వదిలేసిన గారడి మోడీ ప్రభుత్వం ఇది అని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడుస్తూ ఆఖరిగా చట్టాన్ని ఎత్తివేసే పన్నాగం పన్నుతా ఉందని, ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత భారత రాజ్యాంగాన్ని రద్దు చేసి మను ధర్మ రాజ్యాంగాన్ని తీసుకురావాలని, రిజర్వేషన్లను రద్దు చేయాలని, కుటీల ప్రయత్నాలు చేయడానికి బీజేపీ ప్రభుత్వం పూనుకుంటుందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఇండియా కూటమి అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించాలని సీపీఐ(ఎం) కార్యకర్తలకు, సీఐటీయూ కార్యకర్తలకు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు.దేశంలో ఇండియా కూటమిని గెలిపించుకొని, మతోన్మాద బీజేపీ పార్టీని, అవకాశవాద బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు, మేకల ఆంజనేయులు సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, కే రాజేందర్ గౌడ్ , సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మండల కార్యదర్శి, పార్టీ మండల కమిటీ సభ్యులు ఓగులయ్య, దర్గా స్వామి, రాముడు, సభ్యులు బాబన్న, కురుమూర్తి, శ్రీరాములు, నారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎర్రజెండాకి ఓటేస్తే... రేపటి తరం అభివృద్ధి

• భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్
• ఎన్నికల ప్రచారంలో వనపర్తి జిల్లా నాయకులు





నవతెలంగాణ - వనపర్తి

ఎర్ర జెండాకి ఓటేయడం అంటే రేపటి తరం అభివృద్ధిని కాంక్షించడమేనని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా నాయకులు మండ్ల రాజు, పాన్గల్ మండలం సీపీఐ(ఎం) నాయకులు సూర్యవంశం రాము, ఐద్వా మహిళా సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల అన్నారు. బోరవెల్లి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం అసెంబ్లీ నియోజకవర్గం, యాచారం మండలం, నల్లవెల్లి, మందని గౌరవిల్లి, మేడిపల్లి తదితర గ్రామాలలో ఎన్నికల ర్యాలీ రోడ్ షో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు బీ.వీ రాఘవులు, ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్, సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు జాన్ వెస్లీ, సాయిబాబ, భూపాల్ ఇబ్రహీంపట్నం సీపీఐ(ఎం) పార్టీ నాయకత్వం తదితరులు పాల్గొన్నారని తెలిపారు. గ్రామాలలో ప్రచారాలు నిర్వహిస్తూ మతోన్మాద బీజేపీని ఓడించి, కార్మికుల కోసం, కష్టజీవుల కోసం పోరాటం చేసే ఎర్రజెండా ముద్దుబిడ్డ పేదల పెన్నిధి జహంగీర్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేయాలి

• రోహిత్ కులం గురించి కాకుండా బండారు దత్తాత్రేయ, రామచంద్రరావు, నాటి వీ.సీ. అప్పారావు, ఏబీవీపీ హెరస్మెంట్ పై విచారణ జరపాలి
• పోలీసు విచారణ రిపోర్ట్, బీజేపీ స్క్రిప్ట్ లాగా ఉంది
• ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. ఆది



నవ తెలంగాణ వనపర్తి

రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేసి రోహిత్ చట్టాన్ని తీసుకురావాలని ఎస్ఎఫ్ఐ వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం ఆది డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి , నాటి బీజేపీ లీడర్లు, బీ.సీ. హెరస్మెంట్ వల్లన ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థి రోహిత్ వేముల తను కులం గురించి అబద్ధం చెప్పాడని, అందుకే భయపడి చనిపోయాడని 60 పేజీలు రిపోర్ట్ కోర్టుకు సమర్పించారు. దానిలో పోలీసులు రోహిత్ ఆత్మహత్య కారణం ఎమిటి?,తను ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో తను రాసిన లెటర్‌లో వివక్ష గురించి మాట్లాడి యూనివర్శిటీ గురించి రాసిన అంశాలపై విచారణ జరపకుండా పోలీసులు రోహిత్ వేముల కులం ఎమిటి? కులం కాదు కాబట్టి భయపడి చనిపోయాడని తెలపడం అత్యంత దుర్మార్గపు చర్య బీజేపీ మాజీ ఎమ్మెల్సీ రామ చంద్ర రావు, బీజేపీ మాజీమంత్రి, బండారు దత్తాత్రేయ, బీ.సీ.పొదిల అప్పారావు, ఏబీవీపీ లీడర్లు నన్ను మానసికంగా హింసించడం, రస్టికేట్ చేయి ంచడం చేశారని రోహిత్ వేముల చెప్పి వివక్ష వ్యతిరేకంగా, తనను యూనివర్శిటీ నుంచి వెలివేయడాని నిరసనగా వెలివాడ ఏర్పాటు చేసుకోని మరి నిరసన చేయలేదా? మరి కులం కాదు కాబట్టి భయపడి ఎలా ఆత్మహత్య చేసుకు న్నాడని, ఈ రిపోర్ట్ అంతా బీజేపీ స్క్రిప్ట్ రిపోర్ట్ లాగానే ఉందని రాష్ట్ర కమిటీ విమర్శించింది. తెలం గాణ రాష్ట్ర పోలీసు కేసు రీ-ఓపెన్ చేయడానికి ఆదేశించడం, హైకోర్టులో రిట్ వేయడాని స్వాగతిస్తున్నామన్నారు. ఇది రాజకీయ అంశంగా కాకుండా రోహిత్ వేములకు న్యాయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని కోరారు. రోహిత్ వేముల కుటుంబానికి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోందన్నారు. యూనివర్శిటీలో రోహిత్‌లాగా ఆత్మహత్యలు చేసుకోకుండా మళ్ళీ ఇలాంటి ఘటనలు జరగ కుండా రోహిత్ చట్టాన్ని తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వీరన్న నాయక్, భరత్ ఎస్ఎఫ్ఐ నాయకులు నీలోత్పల్, చంద్రశేఖర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపు కోసం రేవంత్ ప్రమాణాలు

• బీఆర్ఎస్ తోనే అభివృద్ధి
• ఎన్నికల ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ఆల...

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా కేవలం పార్లమెంట్ ఎన్నికలలో గెలుపొందడం కోసం దేవుండ్లపై ఒట్లు వేస్తూ ప్రజాపాలనను అవహస్యం చేస్తుందని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని దంతనూర్, కొన్నూర్, దుప్పల్లి,అజ్జకొలు, తిర్మలాయపల్లె, మదనాపురంలలో బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా హామీలను అమలు చేయని రేవంత్ ప్రభుత్వం ఎన్నికల తరువాత తప్పకుండా అంటూ గారడి మాటలు చెప్తుందన్నారు. దేవుండ్లను బదలాం చేసే బదులు కుటుంబ సభ్యుల మీద ప్రమాణాలు చేయొచ్చు కదా అన్నారు.ప్రజలు ఒక్కసారి గమనించాలని వివరించారు.మార్పు కోరారు కానీ 2500 మహిళలకు భృతి,ఉచిత సిలిండర్,రైతు భరోసా,రైతు బంధు, రుణమాఫీ ఏవైనా హామీలు అమలు అయ్యాయో నెమరు వేసుకోవాలని సూచించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో సమయానికి అన్ని పడుతుండేనని,కేసీఆర్ ప్రభుత్వం వేసిన నోటిఫికేషన్లు పట్టుకొని మేము వేశాం అంటూ రేవంత్ రెడ్డి సంకలు గుద్దుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ ప్రచారం చేస్తే మళ్లీ మొదటి మార్గం ఏడ వస్తదో అని కాంగ్రెస్, బీజేపీ నాయకులు భయపడి ఎన్నికల కమిషన్ వరకు ఫిర్యాదులు తీసుకెళ్ళి 48 గంటలు ప్రచారం నిలిపివేశారని గుర్తు చేశారు. ఎన్ని ప్రయోగాలు చేసిన కార్యకర్తలు సైతం అందరం 96 గంటలు నిక్కచ్చిగా పని చేశారని వెల్లడించారు.తాము గెలిస్తే కురుమూర్తి స్వామి సాక్షిగా ఆరు గ్యారంటీలను అమలుచేస్తానన్న దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జీఎంఆర్ ప్రజల మధ్యన ఏ మొహంతో తిరగాలి అనిపిస్తుందో ప్రజలు కడగాలని వివరించారు.బాండ్ల మీద రాతలు రాసి దేవుళ్లపై ప్రమాణాలు చేసిన కాంగ్రెస్ నేతల వల్ల నేడు అభివృద్ధి గత 12ఏండ్ల నాటికి పోయిందని ఆ కల నేడు వస్తుందని ఎవరూ అనుకోలేదన్నారు.సెంటిమెంటుతో మాటలు చెప్పి ఢిల్లీలో ఇన్ని రోజులు మకాం వేసిన కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, తన వర్గ నేతలు ఆరాటపడుతున్నారని, అందుకు కొత్త కొత్త వ్యూహాలు వేస్తున్నరని ఎద్దేవా చేశారు.బీజేపీ అయితే మతాలతో రాజకీయాలు చేస్తూ ప్రజలను మభ్యపెడుతూ ఉందన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి గెలిచిన ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేశారని మేనిఫెస్టో ద్వారా చూపారు. ఇప్పటికైనా ప్రజలు గమనించి అభివృద్ధి సాధకుడు అయిన మహబూబ్ నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలుపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కృష్ణయ్య యాదవ్, వైస్ ఎంపీపీ యాదమ్మగోపాల్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శ్రీనివాసులు, మండల అధ్యక్షులు బిట్ల యాదగిరి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, దేవరకద్ర నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జయంతమ్మ, మాజీ జెడ్పీటీసీ బాలమనెమ్మ, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా,ఎంపీటీసీలు కావలి రాములు, సరస్వతి రాంచందర్, మాజీ సర్పంచులు శ్రావణిజమ్ములు, శివశంకర్, శారద కృష్ణ, రామ్ నారాయణ, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.



ప్రతిపక్షమున్న ప్రజల పక్షమే నిలబడతాం

• మోడీ వల్ల ఒరిగిందేమీ లేదు...
• మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

మదనాపురం : తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రతిపక్షమున్న సరే ప్రజల పక్షం నిలబడి అండగా నిలుస్తామని దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసం మండలంలో ప్రచారం చేసి మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ వల్ల తెలంగాణకు ఒరిగింది ఏమి లేదన్నారు. అదిక ధరలు, ఉద్యోగాల భర్తీ చేయకుండా అల్లర్లు సృష్టిస్తూ బీజేపీ మతతత్వ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. ప్రజలను కేంద్రం నడ్డి విరుస్తుంటే రాష్ట్రంలో కాంగ్రెస్ మాత్రం గ్యారంటీలకు భద్రత లేకుండా చేసిందన్నారు. కళ్యాణలక్ష్మి,రైతు బంధు, సిలిండర్,రైతు బరోసా,మహిళలకు భృతి అంటూ గొప్ప హామీలను ఇచ్చారు కానీ నెరవేర్చకుండా సంస్కారం లేని మాటలతో సీఎం రేవంత్ కేసీఆర్ ను ఎత్తి పొడుస్తున్నారని విమర్శలు గుప్పించారు. ఎన్నికల్లో మార్పు కోరుకోని ఓట్లు వేసిన జనాలు కాంగ్రెస్, బీజేపీ పాలనపై, ఎంతో విసుగుపోయారని ఆరోపించారు. గడిచిన పదేండ్లలో తెలంగాణను దేశంలోనే మొదటి అభివృద్ధి రాష్ట్రంగా నిలిపారని గుర్తు చేశారు.అందుకే ఆలోచన చేసి మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేయాలని కోరారు. గ్రామాలలో ప్రచారానికి వచ్చిన ఆల వెంకటేశ్వర్ రెడ్డికి ఆయా గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. యువకులు, మహిళలు,కార్యకర్తలు భారీ ర్యాలీ చేపట్టారు.

మల్లు రవిని గెలిపించాలని.. ఇంటింటి ప్రచారం



వీపనగండ్లలో..

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలో కాంగ్రెస్, సీపీఐ(ఎం) పార్టీల ఆధ్వర్యంలో ఆదివారం నాగర్కర్నూల్ కాంగ్రెస్ పార్టీ పార్ల మెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించాలని ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మండల రైతుబంధు అధ్యక్షులు ఎత్తం, కృష్ణయ్య యాదవ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు డాక్టర్ గోదల బీరయ్య యాదవ్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వర్గ సభ్యులు మురళి మాట్లాడుతూ హామీలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా కట్ట పెట్టిందని విమర్శించారు. దేశంలో మతాల మధ్య చిచ్చు పెడుతూ అ అవినీతిని పెంచి పోషిస్తుందన్నారు. మతోన్మా దాన్ని పెంచి పోషిస్తూ రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ కాపాడుకోవాలన్నారు. ప్రజాస్వామ్య హక్కు అయిన ఓటు హక్కును సద్వినియోగించుకొని నిరంతరం ప్రజా సంక్షేమానికి పాటుపడే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వైయస్ వెంకటయ్య, రవీందర్ రెడ్డి , పాము రాజశేఖర్ శివరాజు , సర్వారెడ్డి రాఘవేందర్ ,వంశీ, గంగన్న, నరేష్ రాముడు , సీపీఐ(ఎం) పార్టీ మండల నాయకులు వెంకటయ్య ఆశన్న వెంకటేష్ గౌడ్, నవీన్ పాల్గొన్నారు.

వనపర్తి : వనపర్తి జిల్లా కేంద్రంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం 10వ రోజు మార్నింగ్ వాక్ లో తిరుమల కాలనీ గాయత్రి నగర్ లో డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించుకుందాం వనపర్తిని అభివృద్ధి పథంలో నడిపించుకుందామని పిలుపునిచ్చారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడగనికే వస్తున్నారని ప్రశ్నించారు. గతంలో పది సంవత్సరాలు పరిపాలించింది కదా వార్డులో ఉండే సమస్యలు ప్రజల సమస్యలు తీర్చకుండా 10 సంవత్సరాలు ఏం చేసిందన్నారు. ఏనాడైనా ప్రజల సమస్యలపై ఆలోచించింద్రా మీకు వచ్చే లావాదేవీల గురించి ఆలోచించింద్రు తప్పా ప్రజల సమస్యలను గాలికి వదిలేశారన్నారు. మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి బిఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ప్రజలు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం వచ్చింది ప్రజల కావలసిన అవసరాలు ఒకటి తరువాత ఒకటి తీర్చుకుంటూ వస్తున్నామన్నారు. మనకు పిలిస్తే పలికే మన నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ మార్నింగ్ వాక్‌లో పీసీసీ సభ్యులు, వనపర్తి నియోజకవర్గం సమన్వయకర్త, వనపర్తి పట్టణ అధ్యక్షులు, వనపర్తి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్ మెంబర్స్, మాజీ కౌన్సిలర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ మహిళ మత్స్యకార సోషల్ మీడియా యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ సేవాదళ్ అన్ని వార్డుల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

అమరచింత: ఈ నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆదివారం అమరచింత మండల పరిధిలోని నందిమల్లలో టీపీసీసీ కల్లుగీత సెల్ డిపార్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంకణ బద్ధులై కృషి చేయుచున్నారని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డిని తప్పకుండా గెలిపిస్తారని ప్రజలకు కోరారు. నందిమల్లలో బీఆర్ఎస్, బీజేపీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కేశం నాగరాజు గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నందిమల్ల గ్రామ మాజీ ఉపసర్పంచ్ రాజేందర్రెడ్డి, మస్తీపూర్ మాజీ వెంకటన్న, నాయకులు సత్య రెడ్డి, రవి చంద్రారెడ్డి, రంగారెడ్డి, నాగరాజు తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్ ఖాన్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మహేందర్ రెడ్డి, పోసిరిగారి విష్ణు పాల్గొన్నారు.

వంశీచంద్ రెడ్డిని గెలిపించాలి

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణ , గ్రామాలలో వివిధ పార్టీల ప్రచారం ఆదివారం జోరు అందుకున్నది .కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ, గ్రామాలలో వంశీచంద్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఆత్మకూరు పట్టణంలోని ఒకటో వార్డు కానాపురం నందు రవీందర్, భగవంత్ ,లూథర్ వంశీ, ఐదో వార్డు నందు ఆత్మకూరు పట్టణ అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు, గాలి పంపు శ్రీనివాసులు, దశరథ్, ఈర్లదిన్నె శ్రీను, ఏడో వార్డు నందు నరసింహ ,రఘు, రసూల్, వెంకటేష్, తిరుపతయ్య, ఎనిమిదో వార్డు నందు మాజీ మండల అధ్యక్షులు ఎండీ రహమతుల్లా ,రామలక్ష్మారెడ్డి, వెంకట్ నర్సింగరావు, 9వ వార్డు నందు కృష్ణ దాస్, కొండన్న ,రఘు, పదవ వార్డు నందు మైనార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి రఫీక్ ,మాజీ ఎంపిటిసి శారదాశివన్న ,షంషీర్, జహంగీర్ ,సుదర్శన్ శెట్టి, వివిధ గ్రామాలలో మూలమల గ్రామంలో టీపీసీసీ అధికార ప్రతినిధి చే నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. అదేవిధంగా పిన్నించర్ల గ్రామంలో కాజన్న, విజయలక్ష్మి, కతేపల్లి గ్రామంలో జరిగిన కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో మండల నాయకులు దోమ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ నాయకులు రాజేష్ రెడ్డి, మహిపాల్ రెడ్డి ,రాములు, మండల మాజీ అధ్యక్షులు ఎండి రహమతుల్లా, నియోజకవర్గ నాయకులు తులసిరాజు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
సోమవారం | మే 06, 2024 | www.navatelangana.com



గ్రామీణ క్రీడాకారులు ఉన్నత స్థాయికి చేరాలి..

• ఆర్‌పీఎల్ నిర్వాహకులు గోకమల్ల రాజు

నవ తెలంగాణ- వెల్దండ

గ్రామీణ క్రీడాకారులు గ్రామాలలో నిర్వహించే క్రీడా పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి క్రీడలలో, జీవితంలో ఉన్నత స్థాయికి చేరాలని ఆర్‌పీఎల్ నిర్వాహకులు గోకమల్ల రాజు అన్నారు. మండల పరిధిలోని రాచూర్ గ్రామంలో రాచూర్ ప్రీమియర్ లీగ్ సీజన్ 4 క్రికెట్ పోటీలను ఆదివారం గోకమల్ల రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ గ్రామాలలో నిర్వహించే క్రీడా పోటీలు క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు దోహదపడతాయన్నారు. ఈ పోటీలను వారం రోజుల పాటు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు రమేష్ ముదిరాజ్, ప్రశాంత్, రాజు, సతీష్, శ్రావణ్, క్రీడాకారులు భాస్కర్, సలేశ్వరం, శ్రీను, ప్రహ్లాద్, సతీష్, రఘు, రాజశేఖర్, సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

పక్షుల సంరక్షణ మనందరి బాధ్యత

• ఫారెస్ట్ రేంజర్ శరత్ చంద్ర రెడ్డి



నవతెలంగాణ-పెంట్లవెల్లి

పెంట్లవెల్లి మండలం మంచాలకట్ట గ్రామ పరిధిలో నూతనంగా నిర్మిస్తున్న కరెంట్ సప్లై పోల్స్ దగ్గర విద్యుత్ కారణంగా అక్కడ ఉన్న ఫ్లెమింగోస్ అనే పక్షులు ఆ విద్యుత్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నాయి. ఈ యొక్క పరిణామాన్ని గమనించిన స్థానికులు ఫారెస్ట్ రేంజర్ శరత్ రెడ్డి ఫిర్యాదు చేయగా శరత్ రెడ్డి, పెంట్లవెల్లి మండలం పశువైద్యాధికారి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజర్ శరత్ రెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ప్రభావం వలన ఈ పక్షులు మరణిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ప్రకృతిలో ఉన్న ప్రతి ఒక్క జీవిని మనందరం రక్షించుకోవాలని వాటి హాని కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. ఈ ఫ్లెమింగోస్ అనే పక్షులు ఇక్కడ రెండు నుండి మూడు వేల పక్షులు ఉన్నాయని, ఇవి ఐదు ఆరు గ్రూపులుగా ఇక్కడ నది తీరాన విహరిస్తుంటాయని అందువలన ఇక్కడ ఉన్న విద్యుత్ తీగలకు తాకి మరణిస్తున్నాయని పక్షులకు హాని కలగకుండా ఉండాలంటే బర్డ్ రిఫ్లెక్షన్స్ వాడాలని ఆయన అక్కడ ఉన్న విద్యుత్ సిబ్బందికి తెలిపారు. ఈ విద్యుత్ వలన ఏ పక్షికైనా హాని కలిగితే కేసులు నమోదు చేస్తామన్నారు. పక్షులు మరణించకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

బీఎస్పీని గెలిపించాలని ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాగర్‌కర్నూల్ మండల పరిధిలోని గన్యాగుల, చందుపట్ల గ్రామాలలో బీఎస్పీ పార్లమెంట్ అభ్యర్థి బిసమోళ్ళ యోసేపు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దళిత బహుజనుల సంక్షేమం కొరకు బీఎస్పీకి ఓటు వేయాలని కోరారు. మతోన్మాద బీజేపీని, అహంకారపూరిత బీఆర్ఎస్ పార్టీలను ఈ ఎన్నికల్లో బొంద పెట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా అధ్యక్షులు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి రామచందర్, అడ్వకేట్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి కళ్యాణ్, కమిటీ నాయకులు రామచందర్, రాము, నాగర్‌కర్నూల్ మండల అధ్యక్షుడు వెంకటేశు, మధు, తెలకపల్లి మండల అధ్యక్షులు బాలనాగులు, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, చందుపట్ల బీఎస్పీ గ్రామ నాయకులు పర్వతాలు, బాలరాజ్, సురేష్, వెంకటేష్, చందు, శివశంకర్, శేఖర్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కరపత్రాలు విడుదల

నవతెలంగాణ- కొల్లాపూర్

నార్లాపూర్, కుడికిల్ల గ్రామాలలో బీఆర్ఎస్ కరపత్రాలు విడుదల ఆదివారం భారత రాష్ట్ర సమితి సీనియర్ నాయకులు రామాపురం నిరంజన్, డికే మాదిగ, పసుపుల రామకృష్ణ ఆధ్వర్యంలో నార్లాపూర్, కుడికిల్ల గ్రామాలలో భారత రాష్ట్ర సమితి అభ్యర్థి అయిన డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు డీకే మాదిగ పసుపుల రామకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహా గొప్ప నేత డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ని, లక్షలాదిమంది పేద విద్యార్థులను గురుకుల పాఠశాలలో చేర్పించిన ఘనత మన జాతి బిడ్డ డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కి దక్కినందుకు జాతి గర్వపడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు రామా పురం నిరంజన్, నార్లాపూర్ మాజీ సర్పంచ్ వెంకటస్వామి, చారకొండ శివ, సలాకర్, ఎంపీటీసీ బిచ్చన్న, డి.శేఖర్, మొద్దు శీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

'సమాజానికి ఆదర్శవంతులుగా క్రీడాకారులు నిలవాలి'



నవతెలంగాణ- కందనూలు

సమాజానికి ఆదర్శంగా క్రీడాకారులు నిలవాలని నాగర్‌కర్నూల్ సీఐ కనకయ్య గౌడ్ అన్నారు. నాగర్‌కర్నూల్ మండల కేంద్రంలోని పెద్ద ముద్దనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖోఖో వేసవి శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నారు. ఈ ఖోఖో శిక్షణ శిబిరాన్ని ఆయన సందర్శించి శిక్షణ శిబిరంలోని క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరాన్ని గ్రామీణ ప్రాంతంలో నిర్వహిస్తున్నందుకు మీ అందరికీ అభినందనలు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉండే క్రీడాకారులకు మంచి అవకాశం ఈ 30 రోజుల ఖోఖో శిక్షణ శిబిరంలో మంచి క్రమశిక్షణతో ఆటలోని మెలకువలు నేర్చుకుని రాబోవు ఆటల పోటీలో జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలన్నారు. అనంతరం రాష్ట్ర జాతీయ స్థాయిలో పాల్గొన్న శిరీష, మమత, విష్ణు, మణికంఠ, ఫర్వేజ్, చిన్న, క్రీడాకా రులను శాలువాలతో సన్మానించారు. ఖోఖో వేసవి శిక్షణ శిబిరం కోచ్ వ్యాయమ విద్య ఉపాధ్యాయులు సామా రమేష్, సీఐ కనకయ్య గౌడ్‌ని శాలువాలతో సన్మానించారు.

అచ్చంపేటలో వేసవి సంగీత, నృత్య శిక్షణ శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-అచ్చంపేట

స్వర్ణభారతి కళానిలయం కల్వకుర్తి వారి ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక న్యూ ఎక్సీడ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం వేసవి సంగీత నృత్య శిక్షణ శిబిరాన్ని ఆ పాఠశాల కరస్పాండెంట్ కపిలవాయి చంద్రమోహన్, సీనియర్ కళాకారుడు టి.రఘుపతి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 17ఏండ్ల కళా అనుభవం కలిగిన స్వర్ణ భారతి కళానిలయం కల్వకుర్తి పట్టణంలో వేసవి శిక్షణ శిబిరం ఏర్పాటు చేయడం సంతోషమన్నారు. చిన్నారులు వేసవి సెలవులు వృధా చేయకుండా ఈ శిబిరంలో చేరి కళను నేర్చుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. శారీరక వ్యాయామం, మానసిక ప్రశాంతత వీటి ద్వారా కలుగుతాయన్నారు. చదువుతో పాటు ఇలాంటి కళల్లో ఆరి తేరాలని శిబిరంలో ఎక్కువ మంది పాల్గొని దిగ్విజయం చేయాలన్నారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు నారోజు మోహన్ మాట్లాడుతూ 30రోజుల పాటు కొనసాగే ఈ శిబిరంలో కూచిపూడి, జానపద, పాశ్చాత్య నృత్యాలతో పాటు లలిత సంగీతం, సంగీత వాయిద్యాలలో శిక్షణనిచ్చిశిబిరం చివరి రోజున ముగింపు ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి నరేషాచారి, నృత్య గురువు అంజి, కళ్యాణ్, చిన్నారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఫ్రిడ్జ్ నీటి కంటే.. మట్టి కుండ నీళ్లే శ్రేయస్కరం

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

ఎండాకాలం వచ్చిందంటే చాలామంది ఫ్రిడ్జిలు తెచ్చుకొని చల్లని నీరు తాగడం శ్వేద తీర్చుకోవడం తప్ప ఈ ఫ్రిడ్జిల్ల వల్ల నష్టాలను గమనించలేకపోతున్నారు. మట్టి కుంటలను వాడడం వల్ల పోషకాలు పొందుతున్నామని అనారోగ్యానికి కురికాకుండా ఉంటున్నామని గ్రహించలేకపోతున్నారు. ఇప్పుడు నగరాలలో పట్టణాలలో నివసించే వారు కూడా మట్టి కుండలోని నీరు తాగడానికి ఇష్టపడుతున్నారు. మట్టి కుండలోని నీరు త్రాగడం వల్ల కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి ఖనిజాలు మట్టి కుండలో పుష్కలంగా ఉంటాయని అట్టి నీటిని తాగడం వల్ల మన శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తున్నాయని తెలుసుకోలేకపోతున్నారు. అంతేకాక వడదెబ్బ నుంచి కూడా మట్టి కుండలోని నీటితో



ముఖం కడుక్కుంటే వడదెబ్బ నుంచి కోరుకోవడమే కాక మనల్ని మనం కాపాడుకోవడం జరుగుతుందని గ్రహించలేకపోతున్నారు. మట్టి కుండలో నీరు నిలువ ఉంచడం వల్ల నీరు ఖనిజాలను, లవణాలను పీల్చుకుంటుందని ఇది రుచిని పెంచుతానని, మట్టికుండలో ఉండే రంధ్రాల ఫిల్టర్ మానినాలతో కూడిన విషాన్ని వదిలివేస్తాయని, సూక్ష్మ రంధ్రాలు ఉంటాయని వాటివల్ల వేడి, తేమ ఆహారం అంతట సమానంగా విస్తరిస్తుందని, అందువల్ల మట్టికుండలో నీరు తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కర మని ఆయుర్వేద నిపుణులు చెప్తున్నారు. ఫ్రిడ్జ్ చల్లనినీళ్లు తాగడం వల్ల గొంతు సమస్యలు, మరెన్నో వస్తాయని అదేవిధంగా హానికరమైన రసాయనాలు ఉంటాయని గ్రహించలేకపోతున్నాం. అందుకోసం ప్రస్తుత కాలంలో ఎండలు బాగా ఉన్నందువల్ల మట్టి కుండలను వాడి మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకుందాం. ఫ్రిడ్జిలు వాడి లేని పోనీ సమస్యలు కొన్ని తెచ్చుకోవడం మనకు అవసరమా. దీని గ్రహించి ప్రతి ఒక్కరు మట్టి కుండల వాడి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం మనందరి బాధ్యతగా గుర్తిద్దాం.

ఎండాకాలం వచ్చిందంటే ధనవంతుల నుంచి పేదవారి వరకు అందరూ ఫ్రిడ్జిలు కొనుక్కోవడం ప్రారంభిస్తారు. ఫ్రిడ్జిలలోని నీరు తాగి శ్వేద తీర్చుకుంటారు. కానీ ఫ్రిడ్జ్ నీళ్ల వల్ల కలగే నష్టాలను గుర్తించక అటు డబ్బులు ఇటు అనారోగ్యం పాలవుతూ ఉంటారు. ఫ్రిడ్జ్ నీళ్ల కన్నా మట్టికుండ ఎంతో శ్రేష్టమైనవన్నీ ఆరోగ్యాన్ని కాపాడుతాయని తెలుసుకోలేకపోతున్నారు. ఫ్రిడ్జ్ లు ఇంట్లో ఉంటే చూసేవారికి గొప్పతనంగా కనిపిస్తామని అనుకుంటారే తప్ప డబ్బులు వృథా అని అనారోగ్యం పాలవుతున్నామని గ్రహించలేకపోతున్నారు.

మార్క్స్ ఆశయాలను కొనసాగిస్తాం

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్, ఎల్.దేశ నాయక్

నవ తెలంగాణ-కందనూలు

మానవాళి మనగడకు మార్క్సిజం ప్రాణవాయువు లాంటిదని ప్రపంచ పోరాటాలకు స్పూర్తి మార్క్సిజమని దానిని రాసిన కారల్ మార్క్స్ ప్రపంచానికి స్పూర్తిదాయకమని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్.శ్రీనివాస్ అన్నారు. ఆదివారం కారల్ మార్క్స్ 206 జయంతిని జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలో కార్మికులు ప్రజలు చాలా దోపిడి గురవుతుంటే మార్క్సిజన్ ద్వారా దోపిడిని ప్రజలకు తెలియజేసిన మహోన్నత వ్యక్తి కారాలు మార్క్స్ అన్నారు. మార్క్సిజం మానవాళి అభివృద్ధికి తోడ్పడుతుందని దోపిడీ చేసే వర్గాలపై గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. మార్క్సిజం ద్వారానే సమాజం మారుతుందన్నారు. కార్యక్రమం





లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జి.అశోక్, నాయకులు సత్యనారాయణ, నరసింహ, క్రాంతి, శివరాం, వెంకటయ్య, నరసింహ పాల్గొన్నారు.

అచ్చంపేట : ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్.దేశ నాయక్ ప్రజలకు ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సీపీఐ (ఎం) ఆధ్వర్యంలో ఘనంగా కారల్ మార్క్స్ జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టరు మల్లు రవికి సీపీఐ(ఎం) మద్దతు ఉంటుందని అందుకు సంబంధించిన బుక్ లేటు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నాగర్‌కర్నూల్ లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి డాక్టరు మల్లు రవిని అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చిన్న అంజనేయ, బొల్లు చిన్నయ్య, శ్రీను, గౌరయ్య, మహిళా సంఘం నాయకురాళ్లు నిర్మల, రజిత, శివలీల, జంగయ్య ఉన్నారు.

మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించుకుందాం

• కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నవతెలంగాణ-వెల్దండ

నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని చెరుకూరులో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటి ప్రచారానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హాజరై ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి పేద ప్రజల అభ్యున్నతి సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రతి ఒక్కరికి సంక్షేమ పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికల్లో రాష్ట్రంలో మెజారిటీ స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందనుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశంలో మెజారిటీ స్థానాలు సాధించి కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు



మోతిలాల్ నాయక్, వెల్దండ మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ సంజీవ్ యాదవ్, నాయకులు జంగయ్య యాదవ్, వైస్ ఎంపీపీ శాంతి గోపాల్ నాయక్, రాజశేఖర్, రామచంద్రయ్య, సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు పర్వత్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఎర్ర శీను, కృష్ణ , రమేష్ యాదవ్, లవకుశ, రమేష్, పుల్లయ్య పాల్గొన్నారు.

మహిళలు అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటెయ్యాలి

• కాంగ్రెస్ పార్టీ మహిళా సమ్మేళనంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ

నవతెలంగాణ- అచ్చంపేట

లోక్‌సభ ఎన్నికలలో మహిళలు అందరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల ఏఐసీసీ పరిశీలకులు పీవీ.మోహన్‌లు పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలోని ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ మహిళా సమ్మేళనంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీసుకోవడానికి ఇదే సరైన సమయం. మహిళలకు అన్ని రంగాల్లో హక్కులను రిజర్వేషన్లను కల్పించిన ఘనత ఇందిరా గాంధీ అని గుర్తు చేశారు. పార్ల



మెంట్ ఎన్నికల మేనిఫెస్టోలో మహిళలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టామన్నారు. మహాలక్ష్మి హామీ ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల నుండి ప్రతి స్త్రీకి వార్షికంగా రూ.ఒక లక్ష ఆర్థిక సహాయం, సగం జనాభా, పూర్తి హక్కులు, అన్ని ప్రభుత్వ ఉద్యోగాలలో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు, శక్తి కా సమ్మాన్ కాంగ్రెస్ ప్రభుత్వం అంగన్వాడీ, ఆశా కార్యకర్త, మధ్యాహ్న భోజన కార్మికులకు నెలవారీ గౌరవ వేతనాన్ని రెట్టింపు చేస్తుందన్నారు. అధికార మైత్రిలో భాగంగా మహిళలకు వారి హక్కులపై అవగాహన కల్పించడానికి, అవసరమైన సహాయం అందించడానికి అధికార మైత్రి రూపంలో ప్రతి పంచాయతీలో ఒక పారాలీగల్, అంటే న్యాయ సహాయకుడిని నియమిస్తారు. సావిత్రీబాయి పూలే హాస్టల్ దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కనీసం ఒక వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి డా మల్లు రవి సతీమణి రాజభాన్ని దేవి, ఎన్నికల అచ్చంపేట ఇన్చార్జి రాము యాదవ్, అమ్రాబాద్ జెడ్పీటీసీ డా.అనురాధ, రాష్ట్ర మహిళా నాయకులు శారదమ్మ, కౌన్సిలర్ సునీత, మహిళా కాంగ్రెస్ నాయకులు సుశీల, వివిధ గ్రామాల మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలి

జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి

నవతెలంగాణ - ఊరుకొండ

బడుగు బలహీన వర్గాల పేద ప్రజల కోసం ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు తెచ్చిపెట్టిన కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని ప్రజలంతా ఆదరించి గెలిపించాలని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని జకినాలపల్లిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే ప్రతి కార్యకర్త ఓ సైనికుడిలా కష్టపడి పని చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మన ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తుందన్నారు అలస్యం అయినప్పటికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తున్నారని, ప్రతి హామీ నెరవేర్చడమే మన ముఖ్యమంత్రి ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, చంద్రయ్య, కృష్ణారెడ్డి, రాంగోపాల్ రెడ్డి, మహేష్, అంజిరెడ్డి, కొండల్ రెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నవ తెలంగాణ- కోడేరు

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డా.మల్లు రవి గెలుపే లక్ష్యంగా ఎక్సైజ్, పర్యాటకశాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు ఆదేశాల మేరకు కోడేరు మండలం మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆదివారం వివిధ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కోడేరు మండల కో-ఆప్షన్ సభ్యులు అబ్దుల్ కరీం(బాబు), రైతు సమన్వయ సమితి అధ్యక్షులు రంగినేని జగదీశ్వర్ రావు, చలపతి రావు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

శంకరయ్య కుటుంబానికి మాజీ జడ్పీటీసీ పరామర్శ

నవతెలంగాణ-వెల్దండ

మండల పరిధిలోని పోతేపల్లి గ్రామానికి చెందిన ఎగిరిశెట్టి శంకరయ్య ఆదివారం మృతి చెందాడు. మృతి చెందిన శంకరయ్య కుటుంబాన్ని వెల్దండ మాజీ జడ్పీటీసీ, గ్రామ మాజీ సర్పంచ్ వావిళ్ళ వెంకటమ్మ పరామర్శించి ఓదార్చారు. అనంతరం శంకరయ్య కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ జడ్పీటీసీ వెంట ఎగిరిశెట్టి శంకర్, వెంకటయ్య, శేఖర్, సాయికృష్ణ, సాయిబాబు, పాలకుర్ల వెంకటయ్య ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-తెలకపల్లి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి తీవ్రంగా గాయపడిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై బి.నరేష్ అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద్దూరు గ్రామానికి చెందిన కోలా నగేష్(30) ఆదివారం సాయంత్రం తన ద్విచక్ర వాహనం టీవీఎస్ ఎక్సెల్‌పై తెలకపల్లికి వెళ్తుండగా గౌరెడ్డిపల్లి గ్రామ శివారులోని ఏపీ 28 బియు 8367 కారు యొక్క డ్రైవర్ నిర్లక్ష్యంగా తన కారును నడిపి నగేష్ ద్విచక్ర వాహనానికి ఢీకొట్టడంతో నగేష్‌కు గాయాలు కాగా వెంటనే గమనించిన స్థానికులు నగేష్‌ని చికిత్స నిమిత్తం నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. నగేష్ చిన్నాన్న బిచ్చన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ -వంగూరు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు భోజరాజ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రమైన వంగూరు గ్రామ భవన నిర్మాణ కార్మికుల జనరల్ బాడీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఎన్నో పోరాటాల ఫలితంగా వెల్ఫేర్ బోర్డును సాధించుకున్నామన్నారు. భార్య ప్రస్తావించిన కూతురు వివాహమైన రూ.30వేలు, ప్రమాద బీమా రూ.6లక్షల తదితర సౌకర్యాలను ప్రభుత్వం కల్పించింది. ప్రస్తుతం రోజురోజుకు ధరలు పెరగడం ఉపాధి లేకపోవడం వలన అనేక ఆర్థిక ఇబ్బందులకు భవన నిర్మాణ కార్మికులు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు భార్య ప్రసవానికి లక్ష రూపాయలు, కూతురు కళ్యాణానికి లక్ష 16వేల రూపాయలు, ప్రమాద బీమాను పది లక్షల వరకు కల్పించాలన్నారు. ప్రభుత్వ నిర్మాణ పనుల్లో భవన నిర్మాణ కార్మికులకు అప్పజెప్పాలని యజమానులకు ఇండ్ల నిర్మా ణం కోసం ఇసుక కొరత లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో వంగూరు గ్రామ అధ్యక్షుడు బండపల్లి భాస్కర్, ఉపాధ్యక్షులు కర్నాటి శీను స్వామి, కార్యదర్శి చింతపల్లి ఆంజనేయులు, సహాయ కార్యదర్శి మల్లేష్, కాశన్న, కోశాధికారి కృష్ణయ్య, కమిటీ సభ్యులు రాజు, రవి, యాదగిరి, కృష్ణ, శ్రీశైలం, జంగయ్య పాల్గొన్నారు.

వనపర్తి, గద్వాల్ జిల్లాలు రద్దయితే పని చేయమంటున్న క్షేత్రస్థాయి కాంగ్రెస్ లీడర్స్

- ఆర్ఎస్పీకి కలిసొస్తున్న గద్వాల, వనపర్తి జిల్లా వాసులు
- వనపర్తి, జోగులాంబ జిల్లాల రద్దు తప్పదా..?
- జిల్లాల రద్దుతో కేసీఆర్ వైపు చూస్తున్న జనం
- ఆందోళనలో గద్వాల, వనపర్తి జిల్లాల ప్రజలు
- జిల్లాల రద్దుతో కుటిల రాజకీయం చేస్తున్న కాంగ్రెస్
- రాహుల్ గాంధీ సభకు హాజరుకాని కాంగ్రెస్ లీడర్లు

నవతెలంగాణ-కొల్లాపూర్ రూరల్

నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ప్రాంతంలో విద్యాభివృద్ధి జరగాలంటే, ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలి. నాగర్‌కర్నూల్ పార్లమెంటు స్థానంలో విద్యాభివృద్ధి జరగాలంటే ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌ను గెలిపించాలని ఈ ప్రాంతం మేధావులు పిలుపునిస్తున్నారు. జోగులాంబ(గద్వాల) జిల్లా, వనపర్తి జిల్లాలు రద్దు తప్పదా..? అంటూ కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాల వల్ల ఆ రెండు జిల్లాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు రద్దుకు ఏర్పాటు చేయడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు జీర్ణించుకోలేక పోతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గద్వాల జిల్లానీ మహబూబ్‌నగర్‌లో వనపర్తిని నాగర్‌కర్నూల్ జిల్లాలో కలిపి ఉండే విధంగా జిల్లాలో ఏర్పాటు జరుగుతున్నదని వస్తున్న వార్తల పట్ల ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఇలా అయితే మేము ఎలా జీవనం కొనసాగించాలి అంటూ వారు తలబాదుకుంటున్నారు. వ్యాపారవేత్తలు ఎన్నో టెన్షన్లకు గురవుతున్నారు. ఈనెల 5న గద్వాలలో జరిగే రాహుల్ గాంధీ సభకు ప్రజలు ఆయా ప్రాంతాల రైతులు,కూలీలు భారీగా తరలి వెళ్తారన్న నమ్మకం



లేకుండా పోతుందన్న అంశాలు చూస్తుం టే సభకు నీలి మేఘాలు కమ్ముకుంటున్నాయని, వదంతులు వస్తున్నాయి. జోగులాంబ గద్వాల జిల్లా, వనపర్తి జిల్లా రద్దు అయితే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు, లీడర్లు క్షేత్రస్థాయిలో పని చేయడానికి ఇబ్బంది కలుగుతుందని కార్యకర్తలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు విచిత్ర, వింత నిర్ణయాల పట్ల ప్రజలే కాదు కార్యకర్తలు కూడా మదన పడుతున్నారు. దీనితో కాంగ్రెస్ పార్టీకి ఇబ్బందికరంగా ఉందని, అందుకే బీఆర్ఎస్ పార్టీ దూసుకు వెళుతున్నదని, గ్రామాలలో ప్రజలు అంటున్నారు. అందుకే గత రెండు మూడు రోజులుగా గ్రామాలలో నాగర్‌కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గాలలో ప్రజలు బీఆర్ఎస్ వైపు ఆ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వైపు మొగ్గు చూపుతున్నారు. గ్రామాలలో ప్రజలలో వదంతులు మెండుగా కనిపిస్తున్నాయి. గతంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ విద్యాభివృద్ధి కోసం విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం ద్వారా గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి ప్రజల మన్ననలు పొందారు. అదే విధంగా ఆదివారం జరుగుతున్న ఎన్నికల్లో తనకు గ్రామాలలో మద్దతు పెరుగుతున్నది. అయితే రాష్ట్రంలో ప్రతిపక్షంగా ఉన్న బీఆర్ఎస్ పార్టీ తెలంగాణకు కేసీఆర్ అవసరమని ప్రజలు భావిస్తున్నారు. అందుకే రేపు జరగబోయే ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్లో ప్రతిపక్షం పార్టీగా ఉన్న బీఆర్ఎస్ అధికార పార్టీకి గట్టి పోటీ ఇస్తున్నది. తెలంగాణ ప్రజలకు కేసీఆర్ రక్షణ కౌశంగా ఉండాలని ప్రజలు భావిస్తున్నారు. ఏది ఏమైనా నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానాలలో ప్రతినిత్యం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తమ ఎన్నికల ప్రచారాన్ని ఉధృతం చేశారు. దీన్ని బట్టి చూస్తే రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల మద్దతు మెండుగా ఉన్నదని స్థానిక ప్రజలు భావిస్తున్నారు. గతంలో ఉన్న నాయకులు ఈ ప్రాంతంలో చేసిన అభివృద్ధి ఏమీ లేవని, ఏ పని కూడా ప్రజలకు కనిపించే విధంగా ఇక్కడ జరగలేదన్న వాస్తవాలు వెలుగు చూస్తున్నాయి.

అధికార పార్టీ తమ అధికార బలంతో గ్రామాలలో ప్రజలపై కార్యకర్తలపై జూలం జరుపుతూ తమ అభ్యర్థి గెలుపు కోసం పని చేయాలని ఆ పార్టీ అధినేతలు ఆదేశిస్తున్నారు. అయినా కూడా ఎన్నికల ప్రచార రథం తప్ప ప్రచారంలో నాయకులు కనబడడం లేదు. ఏది ఏమైనా ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రజలకు ఇబ్బందిగా కలుగుతున్నదని, ఈ ప్రాంత వాసులు, మేధావులు తమ భావాలను వ్యక్తపరుస్తున్నారు.

అవినీతి ఊబిలో కూరుకుపోయిన బీజేపీ

• బుక్లెట్ విడుదల చేసిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి స్వగృహంలో అవినీతి ఊబిలో కూరుకపోయిన బీజేపీ అనే బుక్ లెట్‌ను ఆదివారం ఆయన చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వస్తే ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన మోడీ సర్కార్, నిరుద్యోగులను మోసం చేసిందని విమర్శించారు. విదేశాల్లో దాచుకున్న నల్లధనాన్ని వెనక్కి తీసుకువచ్చి జన్ ధన్ ఖాతా జీరో అకౌంట్ ద్వారా ఒక్కొక్కరికి రూ.15లక్షల చొప్పున అకౌంట్లో వేస్తామని చెప్పిన మోడీ సర్కార్, ఆ నల్లధనం ఎటు పోయిందో ఇంతవరకు దాని జాడ లేదన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 2004లో సిలిండర్ ధర రూ.420 ఉంటే మహిళల కంట్లో కన్నీరు వస్తుందని చిలక పలుకులు పలికిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఇప్పుడున్న బీజేపీ ప్రభుత్వం 2024 నాటికి రూ.1200లకు పెంచినందుకు మహిళలకు సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్, సహాయ కార్యదర్శి చిన్నపాక శ్రీనివాసులు, ఆలేరు గ్రామ ఎంపీటీసీ జింకల ఈశ్వరయ్య, ఏఐటియుసి హమాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షులు దేశ మోని ఆంజనేయులు, నాయకులు డి.రాములు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

• స్వతంత్ర అభ్యర్థి హనుమేష్



క్రిష్ణా : ప్రజా సంక్షేమమే ధ్యేయం అని మహబూబ్ నగర్ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి హనుమేష్ అన్నారు. ఆదివారం మండల విలేకరులతో ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలా ప్రజలంతా ఏకమై తనను గెలిపించాలని కోరారు. ఇంతవరకు కేంద్రంలో అడుగుపెట్టిన ఎంపీ అభ్యర్థులంతా వేలకోట్ల డబ్బు ఉన్నవారేనని, ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేసి డబ్బులు సంపాధించడానికే పదవులను వాడుకుంటున్నారని అన్నారు. రాజకీయాన్ని వ్యాపారంగా మర్చారని ఆరోపించారు. బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చిన ఓ సాధారణ వ్యక్తిగా ఉన్న తనను వజ్రం గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గలిపించి పార్లమెంటుకు పంపాలని కోరారు. కృష్ణా మండలంతో పాటు నారాయణపేట, మహబూబ్‌నగర్ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.

సొంతగూటికీ.. బీఆర్ఎస్ కార్యకర్తలు

• గులాబీ కండువా కప్పీ పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



ధరూర్ : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ధరూర్ మండల పరిధిలోని నెట్టెంపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి సొంత గూటికీ చేరారు. వారికి ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గులాబీ కండువా కప్పీ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆలయం కమిటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు బుషీర్, నాయకులు , కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం : కలెక్టర్





నారాయణపేటటౌన్ : ప్రజాస్వామ్య విలువలు కాపాడటానికి ఎన్నికలను పారదర్శకంగా పకడ్బందీగా నిర్వహించడం చాలా ముఖ్యమని, అలాగే ఎన్నికల నిర్వహణలో ప్రిసైడింగ్ అధికారుల పాత్ర కీలకం అని కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్ తర్వాత కేటాయించిన పీఓలు, సహాయ పీఓలకు ఎన్నికల నిర్వహణ, ఈవీఎంలపై శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఒక్కో తరగతి గదిలో కొంత మంది పీ.ఓ, సహాయ పీఓఓ లకు నిర్వహించిన ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఎన్నికల అధికారి కోయ శ్రీహర్ష పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ రోజున పాటించాల్సిన బాధ్యతలు, చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ.వీ.ఎంల నిర్వహణలో కానీ, వివిధ రకాల ఫారాలు నింపడంలో కానీ మరేదైనా చిన్న అనుమానం వచ్చినా ఇక్కడే మాస్టర్ ట్రైనర్ ద్వారా నివృత్తి చేసుకోవాలని సూచించారు. పోలింగ్ రోజు మాత్రం ఒక్క తప్పు జరగడానికి వీలు లేదన్నారు. పీ.ఓ డైరీని బాగా చదవాలని, పోలింగ్ రోజు ప్రిసైడింగ్ అధికారి అక్కడి పోలింగ్ స్టేషన్ కు సుప్రీం బాస్ గా ఉంటారన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు విధుల పట్ల కఠినంగా ఉండాలని సూచించారు. ఏమైనా ఇబ్బందులు వస్తె సెక్టో రియల్ అధికారులకు తెలియజేసి సహాయం పొందాలని సూచించారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ.వీ.ఎం ను ఎలా అను సంధానం చేయాలో ఒకటికీ రెండు సార్లు ఇక్కడే చూసుకో వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధు మోహన్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలి..

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను జాగ్రత్తగా నిర్వహించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ లు అధికారులను ఆదేశించారు. ఆదివారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఎర్రగుట్ట వద్ద గల సాంఘిక సంక్షేమ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంలోని పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ రిజిస్ట్రేషన్, ఓటర్స్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్లను ,ఓటింగ్ సరళిని అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్ తో కలిసి పరిశీలించారు.అదనపు కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 8 వరకు నిర్వ హించు పోస్టల్ బ్యాలెట్ ఓటు హ క్కును ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని సూచి ంచారు. సెంటర్ లోపలికి సెల్‌ఫోన్ల ను అనుమ తించ రాదని ఆదేశించారు.

కాంగ్రెస్ అభ్యర్థి చల్లాను గెలిపించండి

• ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



మక్తల్ : పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి "చల్లా వంశీచందర్ రెడ్డి"కి హస్తం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు. ఆదివారం మక్తల్ నియోజకవర్గ ముదిరాజ్ ఆత్మీయత సమ్మేళన కార్యక్ర మానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంటింటికీ తిరు గుతూ మన ప్రాంతపు బిడ్డ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మహబూబ్ నగర్ ఎంపీ స్థానాన్ని గెలిపించి కానుకగా ఇద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ నియోజకవర్గ ముదిరాజ్ సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక ..



మక్తల్ : మక్తల్ శాసన సభ్యులు వాకిటి శ్రీహరి , కాంగ్రెస్ పార్టీ పార్లెంటు అభ్యర్థి చల్లా వంశీ చంద్ రెడ్డి సమక్షంలో మాగనూర్ మండలం నెరెడ్గం మాజీ సర్పంచ్ అశోక్ గౌడ్, బీఆర్ఎస్ మక్తల్ పట్టణ అధ్యక్షుడు అమరేందర్ రెడ్డిలతో పాటు మక్తల్, మగనూర్ , నర్వ మండలాల బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాదిరెడ్డి జలందర్ రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, రవికుమార్ యాదవ్, గోపాల్ రెడ్డి, కావాలి శ్రీహరి, ఆనంద్‌గౌడ్,రాజప్ప గౌడ్,బిల్డర్ తాయప్ప తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



క్రిష్ణా : మండల కేంద్రంతో పాటు కుసీ్న గ్రామంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీచంద్‌రెడ్డి తరపున మండల నాయకులు ఆదివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీలతో పాటు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ వస్తే అమలు చేసే పంచ్ న్యాయాలుపై ఓటర్లకు వివరించారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో చేతు గుర్తుకు ఓటేసి అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి

• మన్నె శ్రీనివాస్‌రెడ్డి సతీమణి గీతారెడ్డి



మక్తల్ : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిని మరొకసారి గెలిపించి.. కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలని మన్నె శ్రీనివాస్‌రెడ్డి సతీమణి మన్నె గీతారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మక్తల్ మండలంలోని గుడిగండ్ల , జక్లేర్ గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఓటర్లను కలుస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీల విస్మరించిందని, ఆ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలంటే పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపరిచిన మన్నె శ్రీనివాస్ రెడ్డికి ఓటు వేసి, వేయించి గెలిపించాలని కోరారు. ఇంటింటి ప్రచారంలో భాగంగా గుడిగండ్ల గ్రామంలో ప్రత్యేకంగా రొట్టెలు కొడుతూ మహిళలను పలకరిస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే టీ పాయింట్ దగ్గర పలువురు కార్యకర్తలకు టీ అందరికీ పోస్తూ ఓటర్లను ఆకర్షించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పీ. నరసింహగౌడ్ , నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బండారి ఆనంద్ , సందపురం అశోక్ కుమార్ గౌడ్, గుడిగండ్ల బీఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి , సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి , మోహన్ , మాజీ సర్పంచ్ హనుమంతు , అనిల్ , బోయ తిరుపతయ్య , వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



ఊట్కూర్ : మండలకేంద్రంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకటేష్‌గౌడ్, రహీం, ఆసిబ్, నాయకులు, కార్యకర్తలు , అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని గద్దెదింపుదాం : సీఐటీయూ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

కార్మిక, ప్రజా, వ్యతిరేక మతోన్మాద బీజేపీని గద్దెదింపుదాం.. లౌకిక కూటమి అయిన ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిద్దామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ వెంకటస్వామి కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన హమాలీల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ గడచిన పదేళ్ల బీజేపీ పాలన కార్మికుల నిజ వేతనాలు, ఆదాయాలు తగ్గించిందని అన్నారు. కార్మికుల ఆదాయం తగ్గడంతో అప్పుల భారం విపరీతంగా పెరిగిందని పేర్కొన్నారు. ఎన్ఎస్ఎస్ఓ నివేదిక ప్రకారం.. గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబానికి సగటు అప్పు రూ.60 వేలు , పట్టణ ప్రాంతాలలో రూ.1.2 లక్షల అప్పు ఉందని అన్నారు. కార్మికుల వేతనాలు పెరగక పోవడంతో జీడీపీలో పొదుపు రేటు 11.5శాతం నుంచి 5.1 శాతానికి తగ్గిందని, దీంతో పొదుపు రేటు 50 సంవత్సరాల కనిష్ట స్థాయికి చేరిందన్నారు. గడచిన ప్రతి సంవత్సర పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను స్థాపించకపోవడం, ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గం తమ సమస్యల నుంచి పోరాటాలకు వెళ్లే కొద్దీ వారి దృష్టి మళ్లించడానికి కార్మికుల భావోద్వేగాలతో చెలగాట మాడుతుందని అన్నారు. కార్మికుల సంక్షేమం , వేతనాలు, ఆధాయాలపై ఏమాత్రం పట్టించు కోకుండా పోరాడి సాధించుకున్న హక్కులను సైతం కాలరాస్తున్న బీజేపీని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. దేశవ్యాప్తంగా నిరంకుశ బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా లౌకిక కూటమి ఐన ఇండియా కూటమి అభ్యర్థుల గెలుపునకు సీఐ టీయూ కృషి చేస్తుందని అన్నారు . అందులో భాగం గానే నాగర్ కర్నూల్ పార్లమెంటరీ నియోజకవర్గంలో ఇండియా కూటమి బలపరిచిన అభ్యర్థి మల్లు రవికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని, ఆయన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కార్మికులు, ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పేర్ నరసింహ , రంగన్న , బాలకృష్ణ , మజ్జిగ ఆంజనేయులు , వెంకటేష్ , తిరుపతి , వీరేష్, మొగిలన్న, కళ్యాణ్ , ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

అనుమానిత వ్యక్తులు సంచరిస్తే ..
పోలీసులకు సమాచారమివ్వాలి : ఎస్పీ



నారాయణపేటటౌన్ : అనుమానిత వ్యక్తులు సంచరిస్తే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా పరిధిలో దొంగతనాల నిర్మూలనపై పోలీస్ పెట్రోలింగ్ పెంచడం జరిగిందని, గ్రామాలలో, పట్టణ కేంద్రంలోని కాలనీలలో ఎవరైనా కొత్త వ్యక్తులు , అనుమానిత వ్యక్తులు సంచరిస్తే వెంటనే పోలీస్ వారికి డయల్ 100 లేదా 24ి7 పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ .87126 70399 కి, లేదా సంబంధిత లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్ స్టేషన్ల పరిధిలో పూర్తిస్థాయి పెట్రోలింగ్ పెంచడం జరిగిందని పెట్రో కార్ పెట్రోలింగ్, బ్లూ కోట్స్ పెట్రోలింగ్, అలాగే మఫ్టీలో పోలీసులను , టాస్క్ ఫోర్స్ పోలీసుల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. దొంగతనాల నిర్మూలనకు పూర్తిస్థాయి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పాత నేరస్తులపై నిఘా ఏర్పాటు చేసి ప్రతిరోజు వారిని తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎవరైనా గ్రామాలలో ఎక్కువ రోజులు ఇండ్లకు తాళం వేసి టూర్లు లేదా బంధువుల ఊర్లకు వెళ్లినచో సంబ ంధిత లోకల్ పోలీస్ స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని ఆయ ఏరియాల్లో ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేసి పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఎస్పీ తెలిపారు. గ్రామాలలో ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు చేయడానికి భయపడతారని, అసాంఘిక కార్యకలాపాలు నిర్మూలించడానికి అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.

లక్ష్మణ్‌కు జోహార్లు

నారాయణపేటటౌన్ : లక్ష్మణ మృతి చెంది ఆదివారానికి మూడు సంవత్సరములు గడు స్తోందని సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు జీ. వెంకట్రామారెడ్డి , బాల్‌రామ్ అన్నారు. కరోన మహమ్మరి ప్రపంచంలో చాలా మందిని బలి తీసుకుందని, పీడితుల పక్షాన, శ్రమజీవుల హక్కులకై ప్రతినిత్యం పోరు సలిపిన " లక్ష్మణ్ మన నుంచి దూరమై మూడు సంవత్సరములు గడుస్తున్నదని, లక్ష్మణ్ కొడంగల్, కోస్గి మద్దూరు, ప్రాంతాలలో తిరగని గ్రామం లేదని, ప్రజల కోసం చేయని సంగ్రామము లేదన్నారు.పదిమందికి సాయపడడంలో ఎన్ని అడ్డంకు లేదురైనా ముందుండేవారని అన్నారు. ఏ స్వార్థం లేకుండా సమాజ హితమే, శ్రామిక జనహితమే తన ధ్యేయమంటూ నడిచారన్నారు. ఒక మనిషిని మరో మనిషి దోపిడీ చేయడం తగదని దోపిడీ లేని సమాజం కోసం ఎర్రజెండా ఎత్తి పట్టినట్లు తెలిపారు. పోరాడితే పోయేది ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్పా అని కారల్ మార్క్స్ అందించిన రణ నినాదంతో ముందుకు కదిలాడని అన్నారు. దామరగిద్ద మండలం ఆశన్ పల్లి గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించిన లక్ష్మణ్ పేదరికంలో ఉన్నానన్న విషయం ఏనాడు కూడా భావించలేదని, ఆశయం బలం ముందు అది పెద్ద విషయం కాదు అన్నట్లుగా ఉద్యమంలో సాగిపోయేవారన్నారు.దోపిడీ, పీడనపై పిడికిలెత్తి నిలబడదాం, శ్రామికా రాజ్యం నిర్మిద్దాం అని అన్నారని పేర్కొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ధరూర్ : కేటీదొడ్డి మండలం కొండాపురం గ్రామంలో బుడ్డ తిమ్మప్ప మృతి చెందాడు. ఈ విషయం తెలుసు కున్న బండ్ల చంద్రశేఖర్ రెడ్డి అక్కడికి చేరు కొని బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన వెంబడి కొండాపురం పద్మారెడ్డి. కేటీదొడ్డి మండల నాయకులు కొండాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ నాయకులు

• కాంగ్రెస్ పార్టీ కండువా కప్పీ ఆహ్వానించిన ఎం.పీ అభ్యర్థి, జెడ్పీ చైర్‌పర్సన్



ధరూర్ : ధరూర్ మండలం ఉప్పేరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మాజీ ఉప సర్పంచ్ ఇర్షాద్, రహ్మత్, అన్సార్, తాహిర్‌లతో పాటు 50 మంది కాంగ్రెస్‌లో చేరారు. గద్వాల మండలం గుంటిపల్లి బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ భీమన్న యాదవ్, చంద్రాముడు, కర్రెన్న, హన్మంతు 50 మంది, రేకులపల్లి వెంకటన్న బీఆర్ఎస్‌ను వీడి నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి, జెడ్పీ చైర్‌పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జీ సరిత తిరుపతయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మధుసూదన్ బాబు, ఉప్పేరు సూబాస్, అమరావాయి కృష్ణారెడ్డి, కోతుల గిద్ద రంగస్వామి గౌడ్, పరుశ, ఖాజా, వెంకట్రాములు, పరుశరాముడు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీకి నడిగడ్డ హక్కుల పోరాట సమితి మద్దతు

ధరూర్ : నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి భారత్ ప్రసాద్‌కు నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కన్వీనర్ రంజిత్‌కుమార్ తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నడిగడ్డ హక్కుల పోరాట సమితి ప్రజల తర పున పోరాటం చేస్తూనే ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలకు పెద్దపీట వేసిన బీజేపీ తరపున తాము పోరాడటానికి సిద్దంగా ఉన్నామని ,అందుకు బీజేపీ అభ్యర్థి భరత్ ప్రసాద్‌ని గెలుపునకు కృషి చేస్తామన్నారు. బహుజన నాయకత్వం అంటూ బహుజనులనే మోసం చేస్తున్నారన్నారు. బీజేపీ నలు గురు బీసీలకు అవకాశం ఇచ్చిందని అందుకు బీజేపీకి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్ మాట్లాడుతూ మోడీ నాయకత్వంలో యువతకు పెద్దపీట వేశా రని తనకు ఎంపీ టికెట్ ఇచ్చి పోటీలో నిలిపారని తెలిపారు. తనకు జెడ్పీ చైర్మన్ రాకుండా కొన్ని శక్తులు అడ్డుకు న్నాయని, దీంతో తను బీజేపీలో చేరినట్లు తెలి పారు. ప్రపంచంలో భారత శక్తిని నరేంద్ర మోడీ ముందుకు తీసుకు వచ్చారని , బీజేపీ 400 సీట్లు గెలిస్తే మూడవసారి మోడీ ప్రధాని అవుతారన్నారు. నడిగడ్డ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్నారు. ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థి భారత్ ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రారెడ్డి, అక్కల రమాదేవి, బుచ్చిబాబు పాల్గొన్నారు.

చౌకధర దుకణాలలో..తూకాల్లో మోసం..?

• ఆందోళనలో కార్డు లబ్ధిదారులు
• బోర్డులు ఏర్పాటు చేయని వైనం
• అధికారుల పర్యవేక్షణ కరువు

ఊట్కూర్ : ప్రభుత్వం నిరుపేదలకు చౌక ధారల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్నా .. కింది స్థాయిలో చౌకధర దుకాణాలపై పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో ప్రజలకు అందే బియ్యంలో తూకాల్లో మోసం జరుగుతుందని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మండలంలో 26 చౌకధర దుకాణాలు ఉన్నాయి. చౌకధర దుకాణం నుంచి బియ్యం కొనుగోలు చేస్తున్న రేషన్ కార్డ్ దారులకు తూకంలో దాదాపు రెండు ,మూడు కేజీల బియ్యం తక్కువ వస్తున్నాయనే ఆరోపణలు లేకపోలేదు. చౌకధర దుకా ణాలలో ఎలక్ట్రానిక్ కాంటాల ద్వారా తూకాలు చేసినప్పటికీ వ్యత్యాసం వస్తుందని కార్డుదారులు ఆరోపిస్తున్నారు. చౌకధర దుకాణాలలో ఎలక్ట్రానిక్ కాంటాలకు సెట్టింగ్ ఉన్నట్లు మండలప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

అధికారుల పర్యవేక్షణ కరువు..

మండలంలోని చౌకధర దుకాణాలను సంబంధిత అధికారులు నెల నెల తనిఖీలు చేయకపోవడంతో చౌకధర దుకాణాలలో తూకాల్లో మోసం జరుగుతున్న పట్టించుకునే నాధుడు కరువయ్యారని పలువురు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు నెల నెలా తనిఖీలు నిర్వహిస్తే తూకాల్లో జరిగే మోసాలను అరికట్టే అవకాశం ఉంటుందని లబ్దిదారులు, మండల ప్రజలు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. ప్రతినెల రేషన్ కార్డుదారులకు బియ్యం అందుతున్నాయా ? లేవా ? అని పరిశీలించే వారు కరువయ్యారని మండలప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని కొన్ని దుకాణాలలో ధరలు, సమయంకు సంబంధించి తదితర బోర్డులు ఏర్పాటు చేయలేదని లబ్ధిదారులు, ఆయా గ్రామాలప్రజలు ఆరోపిస్తున్నారు. ఇదిలా ఉండగా.. కార్డు దారులకు బియ్యం అందించగానే మక్తల్ , నారా య ణపేట, ఊట్కూర్ తదితర ప్రాంతాల నుంచి రేషన్ బి య్యం కొనుగోలు కోసం ద్విచక్ర వాహనాలపై గ్రామాలు, ఏరియా తిరుగుతున్నారని మండలప్రజలు ఆరో పిస్తు న్నారు. రేషన్ బియ్యం రూ. 11లకు కేజీ కొనుగోలు చేస్తా మని తిరుగు తుండటం కొసమెరుపు. గ్రామాలలో తిరు గుతూ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసే వారిపై సంబంధిత అధికారులు నిఘా పెట్టి చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

